విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు
అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై
పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే
సంప్రదించండి..సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో
సంచలనం సృష్టిస్తున్న
విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో
గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు వెంటనే
సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు శనివారం 30-08-2025 సంపుటి : 11 సంచిక : 203 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ పట్టణం



విశాఖపట్నం,ఆగస్ట్29: విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పిచ్చారంటూ ప్రజలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారులపై గుంతలు పెట్టిన పాలకులు.. వాటిల్లోనే కొట్టుకు పోయారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో డబుల్ డెక్కర్ బస్సులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భారత్కు టెక్నాలజీ హబ్గా విశాఖపట్నం నగరం ఎదుగుతోందన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్గా ఎదగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తామని.. ఈ కేబుల్ ద్వారా ఈ నగరంతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఎంపి-కై-ందని గుర్తు చేశారు. ఈ విశాఖ నగరం.. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ- పడుతోందని వివరించారు. మహిళలకు విశాఖ సురక్షిత చిరునామాగా మారిందని.. ఇది మనమంతా గర్వపడే అంశమని ఆయన పేర్కొన్నారు. ఇక ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.250కే 24 గంటలపాటు- ఈ టికెట్టు- వర్తించేలా ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. పర్యాటకులంతా పర్యావరణహితంగా వ్యవహరించాలని, మన తీరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్లు నిర్వహించేందుకు సహకరించాలంటూ పౌరులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కాగా, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడవనున్నాయి. ఆర్కే బీచ్ నుంచి తోట్లకొండ వరకు బీచ్ రోడ్డులో ఈ బస్సులు తిరగనున్నాయి. మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు- ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500గా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం అందులో సగం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ - హాప్ అఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటు-లోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే టికెట్తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

## విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్లు జెండా ఊపి ప్రారంభించిన సిఎం చంద్రబాబు



# భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ

## త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది

## ప్రపంచం అంతా భారత్పైనే ఆశలు పెట్టుకుంది

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



న్యూ డిల్లీ ఆగస్టు 29 భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని జపాన్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టోక్యో లో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచం అంతా భారత్పైనే ఆశలు పెట్టుకుందని, విదేశీ కంపెనీలు భారత్లో పెట్టుబడులు పెట్టడం పెరిగిందని అన్నారు. పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా రెట్టింపు అవుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. భారత్ అభివృద్ధిలో జపాన్ కీలక భాగస్వామి అని అన్నారు. 'ప్రపంచం కేవలం భారతదేశాన్ని మాత్రమే చూడటం లేదు. భారత్పై ఆశలు పెట్టుకుంది. భారత అభివృద్ధి ప్రయాణంలో జపాన్ కీలక పాత్ర పోషించింది. మెట్రో రైళ్ల నుంచి సెమీకండక్టర్లు, స్టార్టప్లు.. ఇలా అనేక రంగాల్లో తోడ్పాటు అందించింది. జపాన్ సంస్థలు భారత్లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయి' అని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్లో ఆర్థిక, రాజకీయ స్థిరత్వం నెలకొందని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు.భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని వివరించారు. ప్రభుత్వ పరంగా పారదర్శకమైన విధానాలను అవలంభిస్తున్నట్లు చెప్పారు. భారత్ మార్కెట్లు భారీ రాబడిని అందిస్తున్నాయని, తమకు బలమైన బ్యాంకింగ్ రంగం, 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని వివరించారు. అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ, ఆటోసెక్టార్లో రెండు దేశాలు మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోదీ సూచించారు.

# స్పష్టమైన విజన్తోనే అభివృద్ధి

## సీఐఐ సదస్సులో లోకేశ్

విశాఖపట్నం,ఆగస్ట్29: స్పష్టమైన విజన్ ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖ నోవాటెల్లో ఏర్పాటు- చేసిన ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఐఐ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి అన్ని వేల ఎకరాలు ఎందుకని ఆనాడు చంద్రబాబును అందరూ అడిగారు. ఇప్పుడు తెలంగాణ జీడీపీలో 11శాతం శంషాబాద్ విమానాశ్రయం నుంచే వస్తోంది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల ఏర్పాటు- దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో పరిపాలన చూసే కేంద్రం అండగా ఉంటోంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నాం. 15శాతం వృద్ధిరేటు- దిశగా వెళ్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టగలిగాం అని




వివరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైస్బౌల్ ఆఫ్ ఇండియాగా ఏపీ ప్రసిద్ధి: సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, ఆగస్టు29 : ఆక్వా, బెవరేజెస్ రంగాల హబ్గా ఏపీ ఎదుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. పెట్టుబడిదారులు ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా తదితర రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. వీటన్నిటికీ వేగంగా అనుమతులు ఇస్తామని తెలిపారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలా.. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బిల్గేట్స్తో కలిసి ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు.దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే వెళ్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రైతుల కోసం అంతర్జాతీయంగా కొత్త మార్కెట్లను అన్వేషిస్తున్నామని చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ డోర్న్ సిటీగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఏపీలో 9 ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో ప్రథమ స్థానంలో ఏపీ ఉందని ఉద్ఘాటించారు. ఇవాళ(శుక్రవారం) ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సమ్మిట్ను సీఎం ప్రారంభించారు. ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. విలువ జోడించిన ఫుడ్, సీఫుడ్ ప్రాసెసింగ్ హబ్గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో టీపీసీఐ ఈ సదస్సు నిర్వహిస్తోందని వెల్లడించారు సీఎం చంద్రబాబు.




# కోటంరెడ్డి హత్యకు ప్లాన్.. హోం మంత్రి ఫోన్

విశాఖపట్నం, ఆగస్టు 29: టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని హత్య చేసేందుకు పథక రచనకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం స్వయంగా ఫోన్ చేశారు. మీరు ధైర్యంగా ఉండాలంటూ ఆయనకు మంత్రి అనిత సూచించారు. ఈ ప్రభుత్వం మొత్తం మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఆమె భరోసా కల్పించారు.

స్పందించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి..వైసీపీ హయాంలో జరిగిన రౌడీషీటర్ల ఆగడాలు, కుట్రలు, కుతంత్రాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్ అప్పట్లో వైసీపీని వీడుతున్నారని ఏకంగా హత్య చేసేందుకే కుట్ర చేశారంటే రౌడీయిజం ఏ స్థాయికి చేరిందో అర్థమవుతోందన్నారు. వరుసగా వెలుగు చూస్తున్న ఘటనలు ప్రశాంతతకు మారు పేరైన నెల్లూరుకు మాయని మచ్చగా మారాయంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరుడుగట్టిన ఈ క్రిమినల్స్కు వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. రౌడీ గ్యాంగులను కూకటి వేళ్లతో సహా పెకిలించాల్సిందేనన్నారు. శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరగడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

త్వరలోనే పూర్తి విషయాలు వెల్లడిస్తాం: జిల్లా ఎస్పీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్య ప్లాన్ వీడియోలోని అంశం తమ దృష్టికి వచ్చిందని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. దీనిపై విచారణ జరుపుతామన్నారు.

# ఉగ్రవాదంపై పోరులో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయం : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశీ ఆకాశ్తీర్ వైమానిక రక్షణ- రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థల సహకారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదంలో ఆకాశ్తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ కీలకపాత్ర పోషించింది. స్కోప్ ఎమినెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర గురించి మాట్లాడారు. ఆదాయం, లాభం వంటి కీలకమైన ఆర్థిక పారామితులలో ప్రభుత్వ రంగ సంస్థలు బాగా పనిచేశాయని రాష్ట్రపతి పేర్కొన్నారు.



ప్రభుత్వ రంగ సంస్థల్లో మూడింట ఒక వంతు లాభాలను ఆర్జిస్తున్నా యని, గత దశాబ్దంలో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గణనీయంగా పెరిగిందన్నారు.ప్రభుత్వ రంగ పరిశ్రమలు సుపరిపాలన, పారదర్శకత రంగంలో ప్రమాణాలను నిర్దేశించాయని ముర్ము తెలిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రాముఖ్యతపై స్పందిస్తూ.. స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ రక్షణ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని.. భారతదేశంపై దాడి చేసే ప్రయత్నాలు విఫలమయ్యాయి. స్వదేశీ ఆకాశ్తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ తన సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు.

# సంపాదకీయం

శనివారం 30-08-2025

## ప్రకృతి ప్రకోపాన్ని తగ్గించలేమా...

ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ నూరేళ్ళకో, 30 ఏళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. సముద్ర జలాలు లేని తెలంగాణ వరద జలాలతో శోక సంద్రమైం ది. కామారెడ్డిలో మొదటి అంతస్తు భవనాలను వరద నీరు ముంచేయడం ఏమిటీ? కామా, ఫుల్ స్టాప్ లేని వరదలు ఏ ప్రదేశాన్నయినా ఎపుడైనా తీవ్ర ఉధృతితో కబళించొచ్చనే సంకేతాలేనా? అనేవి విస్మ య ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రశ్నలకు అనేక జవాబులు, విశ్లేషణలు, కారణాలు, వాదనలు రకరకాలుగా పోటెత్తుతున్నాయి. కామారెడ్డి, మెదక్, ములు గు సహా అనేక చోట్ల వరద గాయం 360 డిగ్రీల్లో మామూలుగా లేదు. ఎక్కడికక్కడ మానవ స్వార్థాలు, తప్పిదాలకు తోడు లో పభూయిష్ట విధానాలు స్ఫురణకు రావొ చ్చు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా రెండు రోజుల్లోనే సాధారణ వర్షపా తా నికి అనేక రెట్లు అధికంగా కుండపోత కురిసింది. అది గణాంకాల్లో 60 సెంటీ మీట ర్ల మేర అయినప్పుడు ఎవరేం చేస్తారనే నిట్టూర్పులూ పారొచ్చు. నీటి కోసం రా ష్ట్రాల మధ్యరా జుకున్న వివాదాల ధ్వని వినిపిస్తుండగానే.. ఎటుచూసినా అదే నీరు ఏరులై పారి నేలను, ఆస్తులను, పంటలను ముంచెత్తడం చూస్తున్నాం. ఉదాహరణకు మనం బండిని సరిగ్గా నడిపిస్తే అది మన ల్ని క్షేమంగా గమ్యానికి చేరుస్తుంది. అయి తే అదే బండిని సక్రమంగా నడపకుండా, విచక్షణకు తిలోదకాలు ఇచ్చి ఇష్టారీతిన వాడేస్తే ఏదో ఒక ఘడియలో మొరాయిస్తుంది. సకాలంలో చేర్చాల్సిన చోటుకు చే ర్చకపోగా, ఆ బండిని తిరిగి మనమే మో యాల్సి వస్తుంది. వర్షం, వరదల నిర్వహణపై మనకు సోయి ఎలా ఉండాలనేది చె ప్పేందుకు ఈచిన్న థియరీచాలు.ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ 30 ఏళ్లకో, నూరేళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. తాత్కాలిక, సమీప, దీర్ఘకాలిక ప్రణాళికల యుక్తి కచ్చితంగా ఉండాలి.పాలకులు, ప్రతిపక్షాల పరస్పర నింద లు వేసుకోవడం చూస్తూనే ఉంటాం. వారి మాటల కుండపోతలకు తక్కువేం ఉండ దు. పదేళ్ళలో వారేం చేశారంటే.. ఎక్కువ కాలం పాలించిన, ఇపుడూ పాలన చేస్తున్న వారిదే పాపం అనే సారాంశంగా మాటకు మాట పోటెత్తుతుంది. ఈ రొటీన్ తీరుకు నీరొదిలి.. నీళ్లను కాపాడటానికి అదే సమయంలో ఇలాంటి గండాలు పునరావృతం కాకుండా ఉపాయాలు యోచించాలి.మ న పాలకుల విధానాలు భలే ఉంటాయి. రూ.వేల కోట్లతో కొత్త ప్రాజెక్టుల కట్టడంపై చూపించినంత ఆసక్తి.. ఇప్పటికే ఉన్నవాటి నిర్వహణ కోసం వెచ్చించడానికి మాత్రం మనసు రాదు. వందకు పైగా సంవత్సరాల చరిత్ర ఉన్న పోచారం డ్యామ్‌ను ఈసారి అత్యధిక వరద ముంచెత్తింది. సు మారు 1.82 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నట్టు ఓ అంచనా. ఇలాంటి జలాశయాల పటిష్టానికి మాత్రం నాయకులు ముందుకు రారు. మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ము గుస్తుందనగా వరదలు కొత్త దారులను వెతుక్కోవడం చూస్తున్నాం. తెలంగాణలో గడిచిన 48 గంటల్లో ఆయా చోట్ల 200 మి.మీ. నుంచి 440 మి.మీ. వరకు వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు జలాశయం సామర్థ్యం సుమారు 2 టీఎంసీలు. అలాంటి ప్రాజెక్టులకు సరిపడా ఎన్నో టీఎంసీల నీరు దారి తప్పి వృథా అవడమే కాకుండా అనేక కష్టనష్టాలను చుట్టు ముట్టించింది.రాష్ట్రంలో గడిచిన రెండు రోజుల్లో మొత్తంగా సగటున 29.1 మి. మీ. వర్షపాతం రికార్డయింది. ఆగస్టు 21 నుంచి 27 వరకు వారం రోజుల్లో చాలా జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం నమోదైంది. ఆగస్టు సాధారణ సగటు వర్షపాతం సుమారు 210 మి.మీ. (ఒక నెల మొత్తం) కాగా.. గత రెండు రోజుల్లో కురిసిన వర్షం చూసుకుంటే దాదాపు 3-4 రె ట్లు ఎక్కువగా ఉంది. కామారెడ్డి, మెదక్, ములుగు జిల్లాల్లో 200 నుంచి -400 మి. మీ. వరకు పెద్ద మొత్తంలో వర్షం కురిసింది.ఇది సాధారణంతో పోలిస్తే 10 రె ట్లు ఎక్కువ. కామారెడ్డి జిల్లాలో బుధవా రం అర్గొండలో 418.3 మి.మీ., రాజంపేటలో 440. 5 మి.మీ. వర్షం, కామారెడ్డి టౌన్‌లో 308. 5 మి.మీ, భిక్నూర్‌లో 238 మి.మీ., లింగంపేటలో 120.3 మి. మీ., టెక్మాల్‌లో 183.3 మి.మీ., హవేలీఘనపూర్‌లో 316 మి.మీ. వర్షపాతం నమో దైంది. ఇది కచ్చితంగా సాధారణ వర్షాలు మాత్రం కావు. గత కొన్ని రోజులుగా మే ఘ విస్ఫోటం అనే పదం ఎక్కువగా వినిపిస్తుంది. రెండు నుంచి 4 గంటల్లో ఒకే ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదవ్వడాన్ని మేఘ విస్ఫోటం అని పిలుస్తారు. ఇలాంటివి ప్రకృతి వైపరీత్యాల వల్లే ఎక్కువగా సంభవిస్తున్నాయి.బెంగాల్ బేలో ఏర్పడిన సైక్లోనిక్ స ర్క్యులేషన్ కారణంగా తెలంగాణలో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. నివాస ప్రాం తాలు, రవాణా మార్గాలు, రైల్వే లైన్లు, కాలువల గుండా తీవ్ర వరదలు సంభవించాయి. అనేక నివాసాలు, వాహనాలు, రోడ్లు, పంటలు, సామాజిక ఆస్తులు ప్రభావితమయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎ ఫ్ సహాయక బృందాలు కాపాడటం లో నిమగ్నమయ్యాయి.విపరీత వర్షాలు వ చ్చిన సమయంలో సమాజానికి ఇబ్బంది లేకుండా, అలాగే వరద నీరు వృథా కా కుండా ఆ నీటిని ఒడిసిపట్టుకునే ఉపాయాలపై నిరంతరం దృష్టి ఉంచాలి.

## స్మిత కు ఏమైంది...6 నెలల లాంగ్ లీవ్



హైదరాబాద్, ఆగస్టు 29, కెసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చినప్పుడు.. తెలంగాణలో ముఖ్యంగా సీఎంవోలో స్మిత సబర్వాల్ చక్రం తిప్పారు. మిషన్ భగీరథ ప్రత్యేక అధికారిగా ఆమె రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. అప్పట్లో ఒకానొక సందర్భంలో ఆమె నెక్స్ట్ టు సీఎం గా ఉండేవారు. ఈమెతో పాటు ప్రియాంక వర్గీస్ అనే మహిళ అధికారిణి కూడా అత్యంత కీలకంగా వ్యవహరించేవారు. స్మితా సబర్వాల్ ను కించపరుస్తూ ఓ మ్యాగజిన్ అడ్డగోలుగా కార్టూన్ ప్రచురించినప్పుడు.. లీగల్ నోటీసులు పంపించారు. అయితే ఈ కేసు విచారణకు స్మిత సబర్వాల్ ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఉపయోగించారు. దీనినిబట్టి అప్పటి ప్రభుత్వంలో ఆమె స్థాయి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్మితను పక్కన పెట్టారు. ప్రాధాన్యం లేని పోస్టు కట్టబెట్టారు. అయితే పలు సందర్భాల్లో స్మిత తన అసంతృప్తిని పరోక్షంగా వ్యక్తం చేస్తూనే ఉ న్నారు. రేవంత్ ప్రభుత్వం కొలువుదీరిన తొలి రోజుల్లో కీలకమైన ఫైల్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్మిత సహకరించలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. పైగా కల్లబొల్లి కబుర్లు చెప్పారని కొంతమంది మంత్రులు వ్యాఖ్యానించడం విశేషం.. అప్రధాన్య పోస్ట్ కేటాయించిన తర్వాత స్మిత ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు చేయడం మొదలుపెట్టారు. వాటిని సహజంగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ప్రధానంగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. ఇది కొద్ది రోజుల వరకు విజయవంతంగా నడిచింది. ఆ తర్వాత ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించడంతో స్మిత తన దూకుడు తగ్గించుకోవలసి వచ్చింది. అయితే ఇప్పుడు స్మిత వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.. ఆమె ఒక సెల్ఫీ వీడియోలో తన ఆవేదనను వ్యక్తం చేశారు..స్మిత సబర్వాల్ ప్రస్తుతం లాంగ్ లీవ్ లో ఉన్నారు. ప్రభుత్వం ఆమెకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేసింది. ఆగస్టు ఒకటి నుంచి వచ్చే ఏడాది జనవరి 31 వరకు ఆమె సెలవులో ఉంటారు. ఆమె ధమనులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఆమెకు వచ్చిన వ్యాధిని వెర్టెబ్రల్ ఆర్టిరీ డిసెక్షన్ అని పిలుస్తారు. ఈ వ్యాధి సోకిన వారికి వెన్నుపూస ధమని తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మెదడు, వెన్నెముకకు ఆక్సిజన్ సరఫరా చేసే ఈ ధమనిలో మూడు కణజాల పొరలలో ఒకటి లేదా రెండు చీలిపోతాయి. అందువల్ల రక్త ప్రవాహం ప్రభావితమవుతుంది. ఆక్సిజన్ కూడా మెదడుకు సరిగ్గా ఉండదు. వెన్నెముక కూడా ప్రభావితమవుతుంది. ఇది ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. అరుదైన సందర్భాల్లో ప్రాణాలు కూడా పోవచ్చు. ప్రస్తుతం ఈ వ్యాధికి స్మిత సబర్వాల్ చికిత్స తీసుకుంటున్నారు.." ఇది చాలా నొప్పితో కూడుకున్న ప్రక్రియ. కొన్ని నెలలుగా నేను ఈ వ్యాధితో బాధపడుతున్నాను. చికిత్స పూర్తి అయిన తర్వాత నేను మళ్ళీ బలంగా రూపాంతరం చెందుతానని" సెల్ఫీ వీడియోలో స్మిత తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్మిత సెల్ఫీ వీడియో నేపథ్యంలో నెట్టింట రకరకాల చర్చలు జరుగుతున్నాయి.

## భాగ్యనగరానికి బీచ్...

హైదరాబాద్, ఆగస్టు 29, పర్యాటకులను ఆకర్షించే అద్భుతమైన చారిత్రక కట్టడాలు, సంస్కృతికి హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. అయితే, సముద్ర తీరం లేకపోవడంతో బీచ్ అనుభూతిని పొందాలంటే నగరవాసులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై ఆ అవసరం లేదు. ముత్యాల నగరానికి త్వరలో కృ త్రిమ బీచ్ అందాలు తోడవ్వబోతున్నాయి.ఈ కృత్రిమ బీచ్‌ను నిజమైన బీచ్‌కు ఏమాత్రం తగ్గకుండా రూపొందించనున్నారు. ఇక్కడ సందర్శకుల కోసం అనేక ఆకర్షణీయమైన ఏర్పాట్లు చేయబోతున్నా రు. జల విలాసాలు... ఈ ప్రాజెక్టులో ము ఖ్యంగా ఆకట్టుకునే అంశం నీటిపై తేలియాడే విల్లాలు. వీటితో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు కూడా ఏర్పాటు చేస్తారు. సాహస క్రీడలు... థ్రిల్ కోరుకునే వారి కోసం బంగీ జంపింగ్, స్కేటింగ్, సెయిలింగ్ వంటి సాహస క్రీడలు అందుబాటులో ఉంటాయి.వీటికి తోడు ప్రత్యేకంగా వింటర్ స్పోర్ట్స్‌ను కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కుటుంబ వినోదం... కుటుంబంతో కలిసి ఆనందించేందుకు వీలుగా పార్కులు, పిల్లల ఆట స్థలా లు, సైక్లింగ్ జోన్లు, జాగింగ్ ట్రాక్లు ఉంటా యి. అదనపు ఆకర్షణలు.. ఫుడ్ కోర్టులు, థియేటర్లు, అలంకార ఫౌంటెన్లు, వేవ్ పూల్స్ వంటి విశ్రాంతి స్థలాలు సందర్శకులను కట్టిపడేస్తాయి. అన్ని రకాల సదుపాయాలతో ఇది కేవలం ఒక బీచ్గా కాకుండా, ఒక సంపూర్ణ వినోద కేంద్రంగా మారబోతోంది.ఔటర్ రింగ్ రోడ్కు సమీపంలో ఉండటంతో నగరంలో ఎక్కడి నుంచైనా సులభంగా చేరుకునే అవకాశం ఉ ంది. ఈ ప్రాజెక్టు పూర్తయి తే హైదరాబాద్ పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.హైదరాబాద్‌లో మొట్టమొదటి అర్టిఫిషియల్ బీచ్ ఈ ఏడాది డిసెంబర్‌లో కొత్వాల్ గూడ వద్ద ప్రారంభం కానుంది. రూ.225 కోట్ల బడ్జెట్‌తో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, సముద్ర తీర అనుభవాన్ని అందించే మానవ నిర్మిత సరస్సు. ఇక్కడ అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫ్లోటింగ్ విల్లాస్, వేవ్ పూల్స్ వంటి సౌకర్యాలతో నగరవాసులకు వారాంతపు వినోదాన్ని అందించనుంది.సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ అర్టిఫిషియల్ బీచ్, సముద్ర తీరాన్ని పోలిన అనుభవాన్ని అందించేలా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ) ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర టూరిజం రంగంలో కీలకమైన అడుగుగా చెబుతున్నారు. ఈ అర్టిఫిషియల్ బీచ్ కేవలం ఇసుక , నీటితో మాత్రమే పరిమితం కాదు. ఇందులో ఫ్లోటింగ్ విల్లాస్, స్టార్-కేటగిరీ హోటళ్లు, వేవ్ పూల్స్, ఫుడ్ కోర్టులు, థియేట్రికల్ వేదికలు, డెకరేటివ్ ఫౌంటెన్స్, పార్కులు, సైక్లింగ్ ట్రాక్‌లు, స్కేటింగ్, బంజీ జంపింగ్, సెయిలింగ్, సిమ్యులేటెడ్ వింటర్ స్పోర్ట్స్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఈ సౌకర్యాలు కుటుంబాలకు ఒక రోజంతా ఆనందించే అనుభవాన్ని అందించేలా సిద్ధం చేస్తారు. తెలంగాణలో టూరిజం రూ. 15,000 కోట్ల స్థాయిలో ఉంది. ఈ అర్టిఫిషియల్ బీచ్ ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను గ్లోబల్ టూరిజం మ్యాప్‌లో ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ నగరవాసులకు నగరం వెలుపల ప్రయాణం చేయకుండానే వారాంత వినోదాన్ని అందించడంతో పాటు, హైదరాబాద్‌ను ఒక డైనమిక్ అర్బన్ రిట్రీట్‌గా రూపొందించనుంది.

## సీఎస్ ఆర్ పేరుతోనూ.. ఆక్రమణలు...

హైదరాబాద్, ఆగస్టు 29, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ముసుగులో వందల కోట్ల విలువైన ప్రభుత్వ చెరువును అక్రమంగా మిం గేసి, తమ ప్రైవేట్ వెంచర్‌కు అందంగా మా ర్చేసుకుంది ప్రణీత్ ప్రణవ్ రియల్ ఎస్టేట్ సంస్థ. గాగిలాపూర్ గ్రామ పరిధిలోని చారిత్రక ఉస్మాన్‌కుంట చెరు వు ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా నామకరణం చేయబడి, ఆ సంస్థ నిర్మిస్తున్న విల్లాల సముదాయానికి ప్రత్యేక ఆస్తిగా ప్రచా రం అవుతోంది. అధికారుల అండదండలతో జ రుగుతున్న ఈ అక్రమంపై స్థానికంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.చెరువు అభివృద్ధి పేరుతో ప్రభు త్వం నుంచి అనుమతులు పొందిన ప్రణీత్ ప్రణవ్, దానిని తమ సొంత ఆస్తి గా మార్చేసుకుంది. చెరువు కట్ట ఎత్తు పెం చడం, చుట్టూ గ్రీనరీ, లైటింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువులు వంటి పనులకు మాత్రమే అనుమతి ఉ న్నప్పటికీ, ఈ సంస్థకు చెరువుపై ఎటువంటి లీగల్ రైట్స్ లేవని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. అయినప్పటికీ, ప్రణీత్ ప్రణవ్ సంస్థ తమ విల్లాలను విక్రయించే క్రమంలో, ఈ చెరువు తమ ప్రాజెక్ట్‌లో అంతర్భాగమని, కేవలం తమ కొనుగోలుదారు లకు మాత్రమే దీనిపై ప్రత్యేక హక్కులు ఉంటాయని బహిరంగంగా ప్రచారం చేస్తోం ది. ఇది నిబంధనలకు విరుద్ధం.ఒకప్పుడు స్థానికులందరికీ అందుబాటు లో ఉన్న ఉస్మాన్‌కుంట చెరువు, ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా మారి, కేవలం ప్రణీత్ ప్రణవ్ విల్లాల నివాసితులకు మాత్రమే పరిమితం కావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువును అభివృద్ధి చేయడం మంచిదే అయినా, దానిని ప్రైవేట్ ఆస్తిగా మార్చి స్థానికులకు దూరం చేయడం అన్యాయమని వారు మం డిపడుతున్నారు. ఇది కేవలం తమ ప్రాజెక్ట్ విల్లాలను విక్రయించుకునేందుకు ఆ సంస్థ పన్నుతున్న పన్నాగం అని ఆవేదన చెందుతున్నారు.వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా, అధికార యం త్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రణీ త్ ప్రణవ్ సంస్థ మామూళ్ల మత్తులో అధికారులను ముంచెత్తుతోందని, అందుకే ప్రభు త్వ భూములు ప్రైవేట్ పరం అవుతున్నాయ ని ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై ప్ర భుత్వం తక్షణమే జోక్యం చేసుకొని, చెరువు ను కాపాడాలని, దోషులపై కఠిన చర్యలు తీ సుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వేనంబర్లు 201పి నుంచి 212పి వరకు విస్తరించి ఉన్న సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో 'వెంకట ప్రణీత్ డెవలపర్స్'.. 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్' పేరిట విల్లాల సముదాయాన్ని నిర్మిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్ మధ్యలోనే 8 ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో మహమ్మద్ ఉస్మాన్‌కుంట చెరువు ఉంది. తమ విల్లాల అమ్మకాలను పెంచుకునేందుకు, కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు ప్రణీత్ ప్రణవ్ సంస్థ సీఎస్ఆర పథకాన్ని ఒక పాచికగా వాడుకుంది

## దారి మళ్లుతున్న సీఎంఆర్ఎఫ్ ఫండ్స్

నల్గొండ, ఆగస్టు 29, ఆపదలో ఉన్నప్పుడు.. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ పేరుతో ఆర్థిక సహాయం చేస్తూ ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాలవల్ల ఆసుపత్రుల పాలైనవారు.. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రభుత్వ సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దరఖాస్తులను పరిశీలించి.. వైద్య ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా అంచనావేసి.. ప్రభుత్వం తన తరఫున ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటుంది. అయితే ఎంతో గొప్ప లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో కొందరు పందికొక్కులు ప్రవేశించారు. ఫలితంగా ఈ పథకం లక్ష్యాన్ని పక్కదారి పట్టించారు. ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులను సొంతానికి వాడుకొని.. లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టారు.సూర్యాపేట జిల్లా కోదాడలో సీఎం అఫ్ చెక్కుల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణాన్ని సిసిఎస్ పోలీసులు చేదించారు. చెక్కుల కుంభకోణంలో ఆరుగురు సభ్యులున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి కోదాడ పట్టణ పరిధిలో పలువురికి 44 చెక్కులు మంజూరు కాగా.. అందులో 38 చెక్కులను ఈ ముఠా విత్ డ్రా చేసింది.మరో ఆరు చెక్కులను డ్రా చేయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఏకంగా తొమ్మిది లక్షల నగదు.. 6 స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.కోదాడ పట్టణంలో పలువురు రాజకీయ నాయకులు ఈ చెక్కులను కాజేయడానికి ఒక ముఠాగా ఏర్పడ్డారు. సీఎంఆర్ పథకానికి అప్లై చేసుకున్న లబ్ధిదారుల వివరాలను తమకు అనుకూలంగా వీరు మార్చేసేవారు. ఆ తర్వాత ఆ డబ్బులను వేరే ఖాతాలోకి మళ్లించేవారు. కొంతకాలంగా ఈ ముఠా ఈ దందాను దర్జాగా కొనసాగిస్తుంది. సిఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజా ప్రతినిధి కార్యాలయానికి రావడమే ఆలస్యం.. ఆ చెక్కులను పంపిణీ చేస్తామని మీరు తీసుకుంటారు. ఆ తర్వాత ఆ చెక్కులను దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని కాదని.. అతడి ఇంటి పేరుకు దగ్గరగా ఉండే వ్యక్తుల ఖాతాకు నగదు బదిలీ చేస్తారు. బ్యాంకు ఖాతా నెంబర్ పూర్తిగా మార్చేసి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా.. తమ ముఠాలో ఉన్న వ్యక్తి ఖాతాలోకి డబ్బులను బదిలీ చేస్తున్నారు. ఆ తర్వాత ఆ డబ్బులు విత్ డ్రా చేసుకొని వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు. ఇటీవల ఓ లబ్ధిదారుడికి చెక్కు మంజూరైన.. అతడికి ఇవ్వలేదు. ఈ విషయాన్ని అతడు పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా.. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

## నిద్రమత్తులో పీసీబీ....

మెదక్, ఆగస్టు 29, )పరిశ్రమ నుండి వెలువడే ధూళి, బూడిద గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. నిబంధనల మేరకు ప రిశ్రమలు ఎలాంటి కాలుష్యాన్ని వెదజల్లకుం డా చర్యలు చేపట్టాలి. కానీ ఇక్కడ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీం తో పరిశ్రమ యాజమాన్యం ఇష్టారీతిగా కా లుష్యాన్ని వెదజల్లుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గుమ్మడిదల మం డలంలోని మంబాపూర్ గ్రామంలో తిరుమల పేపర్ పరిశ్రమ నుండి వస్తున్న నల్లటి బూడిద ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారింది. వర్షం పడితే చాలు ఈ బూడిద నీటిలో కలిసిపోయి పంట పొలాలు నష్టపోతున్నామని గ్రామస్తులు, రైతులు వాపో తున్నారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న ధూళి, పొగల వల్ల పక్కనే ఉన్న పంట పొ లాలు నాశనం అవుతుండగా పశువులు కూ డా అనారోగ్యానికి గురవుతున్నాయి.చిన్నపాటి వర్షం కురిసినా పరిశ్రమ నుంచి వచ్చే రసాయన బూడిద వర్షపు నీటితో కలసి పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. దీంతో పం టలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. పటేల్ చెరువులోకి కూడా బూడిద కలిసిపోవడం వల్ల చెరువు నీటిని తాగే పశువులు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నాయి.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రాత్రింబవళ్లు పరిశ్రమ నుంచి వచ్చే బూడిద కారణంగా ఇంటి బయట ఉన్న నీళ్ల డ్రమ్ములు, బట్టలు నల్లగా మారుతున్నాయని తెలిపారు. పిల్లలు, వృద్ధులు దగ్గు, దమ్ము, ఊపిరితిత్తుల సమస్యలతో బా ధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు కాలుష్య నియంత్రణ అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మంబాపూర్లో ఉన్న తిరుమల పేపర్ పరిశ్రమ నుండి కాలుష్యభరితమైన బూడిద విపరీతంగా రావడంతో తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. పరిశ్రమ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ కనీసం తనఖీలు కూడా చేయడం లేదని వాపోయారు. పరిశ్రమ నుండి వెదజల్లే బూడిద వల్ల నీరు, పంటలు, పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఇప్పటికైనా పరిశ్రమపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వరంగల్ అభివృద్ధికి 5 వేల కోట్లు

వరంగల్ ఆగస్టు 29, గ్రేటర్ వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం రూ.5 వేల కోట్లను కేటాయించినట్లు వరంగల్ జిల్లా ఇన్‌చార్జి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. వీటిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.4100 కేటాయించినట్లు తెలిపారు. త్వరలో వీటి పనులు ప్రారంభిస్తామన్నారు. వరంగల్ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన మంత్రి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటికే వరంగల్ ప్రజల చిరకాల కోరికగా ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్ కలను సాకారం చేయబోతున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తోంది. ఇందులో భాగంగా రూ. 4,100 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ ఇన్‌ఛార్జ్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి మొత్తం రూ. 5 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.వరంగల్ వాసుల చిరకాల కల అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం త్వరలో సాకారం కానుందని మంత్రి తెలిపారు. విమానాశ్రయ భూసేకరణ కోసం ఇప్పటికే రూ.205 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే.. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కొత్త బస్టాండ్, కాళోజీ కళాక్షేత్రం, నర్సంపేటలోని మెడికల్ కాలేజీ వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. భద్రకాళి ఆలయ మాడవీధులు, రాజగోపురాలు, చెరువు ఆధునీకరణ పనులతో పాటు, మత్స్య పరిశ్రమను ప్రోత్సహించడానికి వివిధ చెరువులలో 82 లక్షల చేప పిల్లలను వేసి 16 వేల మంది మత్స్యకారులకు లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్...విలీనమేనా..

హైదరాబాద్, ఆగస్టు 29, బండి సంజయ్, కేటీఆర్ యాదృచ్ఛికంగానే కలిసి ఉండవచ్చు.. వరద బాధితులను కాపాడాలనే కృత నిశ్చయం వారిద్దరిలోనూ ఉండవచ్చు. అన్నింటికంటే ఎక్కువగా వరదల్లో ఈ బురద రాజకీయం ఎందుకంటూ ఇద్దరు ఒక మెట్టు దిగి ఉండవచ్చు. అంతమాత్రాన అది అక్కడితోనే ఆగిపోదు. ఇప్పుడు అసలే సోషల్ మీడియా కాలం.. చీమ చిట్టుకు మన్నా సరే రకరకాల ప్రచారాలు.. రకరకాల ఊహాగానాలు తెరపైకి వస్తాయి. ఆ తర్వాత జరగాల్సిన పని జరిగిపోతూ ఉంటుంది. దానివల్ల సమాజానికి ఉపయోగం ఉంటుందా.. లేదా.. అనే విషయాలను పక్కన పెడితే జరగాల్సిన చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు తెలంగాణలో కూడా ఒక రకమైన చర్చ నడుస్తోంది.బండి సంజయ్, కేటీఆర్ పరస్పరం తారసపడ్డారు కాబట్టి.. ఇదేది యాదృచ్ఛికమైన కలయిక కాదు. వారిద్దరూ అనుకోని కలిశారు. వారిద్దరు మాత్రమే కాదు కమలం, కారు కూడా త్వరలో కలిసిపోతున్నాయి. 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇదే జరుగుతుంది.. ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయి. అందువల్లే బిజెపి నాయకులు గులాబీ నాయకుల మీద.. గులాబీ నాయకులు బిజెపి నాయకుల మీద విమర్శలు చేయడం లేదని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇందులో ఎంతవరకు నిజం ఉందో తెలియదు గాని.. ఈ తరహా విశ్లేషణలకైతే అడ్డు అదుపు లేకుండా పోతోంది. వీటిని అటు బిజెపి నాయకులు గాని.. ఇటు గులాబీ పార్టీ నాయకులు గాని ఖండించడం లేదు.. దీంతో వీటి వ్యాప్తికి అడ్డుకట్ట పడడం లేదు.ఇటీవల జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత పలుమార్లు మీడియాతో మాట్లాడారు. కొన్ని ప్రైవేట్ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిగా మాట్లాడారు. ఇందులో కారు, కమలం దోస్తీకి సంబంధించిన చర్చ వచ్చింది. గతంలో తాను జైల్లో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన వచ్చిందని.. దానిని తను అడ్డుకున్నట్టు కవిత ప్రకటించారు. అయితే ఇప్పుడు కవితకు, కల్వకుంట్ల తారక రామారావుకు రాజకీయంగా విభేదాలు ఏర్పడ్డాయి. ఈ అన్నాచెల్లెళ్ల మధ్య అగాధం పూడ్చలేని స్థాయికి చేరుకుంది. దీంతో ఎవరి రాజకీయ భవిష్యత్తును వారు వెతుక్కుంటూ ప్రయాణం సాగిస్తున్నారు..జాతీయ రాజకీయాలను కాస్త పక్కన పెడితే.. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల కాలంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అందులో ప్రధానంగా వినిపిస్తున్న చర్చ బిజెపి, కారు పార్టీ కలిసి పోతాయని.. గులాబీ బాస్ కుమార్తె మద్యం వ్యవహారంలో జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు కమలం, కారు దోస్తీ




గురించి చర్చ జరిగిందట. ఒకానొక సందర్భంలో కారు పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు.. తన సోదరికి బెయిల్ ఇప్పిస్తే.. ఈ కేసు నుంచి తప్పిస్తే తన పార్టీని కమలంలో విలీనం చేస్తానని మాట కూడా ఇచ్చాడట. ఇదే విషయాన్ని ఇటీవల ఓ పార్లమెంట్ సభ్యుడు బయటపెట్టారు.. దానిని గులాబీ పార్టీ నాయకులు ఖండించినప్పటికీ.. అంతర్గతంగా జరిగింది అదే అని చర్చ మొదలైంది. అంతేకాదు ఇటీవల జాగృతి అధినేత్రి కూడా కారు, కమలం దోస్తీ గురించి మాట్లాడారు.. అయితే దానికి తాను ఒప్పుకోలేదని కుండ బద్దలు కొట్టారు.ఈ పరిణామాలు జరగబోయే విలీనానికి సూచికలని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వాటికి బలం చేకూర్చుతూ కేటీఆర్, బండి సంజయ్ గురువారం పరస్పరం తారసపడ్డారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు.. ఉప్పు నిప్పులాగా ఉండే వీరిద్దరూ పరస్పరం ఎదురు పడటం.. కుశల ప్రశ్నలు వేసుకోవడం ఒకరకంగా చూసేవారికి ఆనందాన్ని కలిగించింది.. అయితే ఈ కలయికను ఏదో యాదృచ్ఛికంగా జరిగింది అనుకోవద్దని.. దీని వెనక చాలానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఎందుకంటే తెలంగాణలో పాగా వేయాలని కమలం పార్టీ అనుకుంటున్నది. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పార్టీకి అనుకున్నంత బలం లేదు. అలాంటప్పుడు కారుతో దోస్తీ కడితే తెలంగాణలో సంయుక్తంగా అధికారం దక్కించుకోవచ్చనేది కమలం పార్టీ ప్లాన్. అయితే ఇది వర్క్ అవుట్ అవుతుందా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానం త్వరలోనే లభిస్తుంది. కమలంతో దోస్తీకి కేటీఆర్ కూడా సుముఖంగా ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. ఇప్పుడు పార్టీలో పెతనం కూడా కేటీఆర్ దే కావడంతో.. అంతిమంగా ఆయన ఏం చెబితే అదే ఫైనల్ అవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైతే ఇలానే సాగుతున్నాయి చర్చలు. భవిష్యత్ కాలంలో ఏ వైపు టర్న్ తీసుకుంటాయి.. ఎలా మారిపోతాయి అనేది చూడాల్సి ఉంది. నాడు కవిత తిరస్కరించింది కాబట్టి.. ఇప్పుడు కమలంతో దోస్తీని తాను నెరవేర్చ బోతానని కేటీఆర్ భావిస్తున్నట్టు.. అందులో భాగంగానే కమలం పార్టీతో కలిసిపోతున్నట్టు కనిపిస్తోందని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి.. అయితే ఇందులో ఇంతవరకు నిజం ఉందో తెలియదు గానీ.. కవిత మాట్లాడిన మాటలకు కేటీఆర్ చేస్తున్న చేష్టలు వ్యతిరేకంగానే ఉన్నాయి. రోజులు గడిస్తే గాని ఇటువంటి విషయాలపై క్లారిటీ రాదు.. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలలో శాశ్వతమైన మిత్రులు ఉండరు. అలాగే శాశ్వతమైన శత్రువులు కూడా ఉండరు. స్థూలంగా చెప్పాలంటే రాజకీయం అనేది ఒక వైకుంఠపాళీ లాంటిది. ఎవరి అవసరాలకు తగ్గట్టుగా వారు అడుగులు వేస్తుంటారు. ఆ అడుగులను వారు సుస్థిరం చేసుకుంటారు. దీనికోసం ఎంతకైనా తెగిస్తారు. ఎక్కడదాకయినా వెళ్తారు. ఇందులో బిజెపి ప్రథమం కాదు. భారత రాష్ట్ర సమితి చివరిది కాదు.

## గండిపేట్ చెరువు 8 గేట్లు ఐదు ఫిట్స్ లెవెల్ లో ఎత్తివేత

రంగారెడ్డి ఆగస్టు 29, గండిపేట చెరువు ఎనిమిది గేట్లు ఐదు అడుగుల మేరకు ఎత్తివేసారు. ఒక్కసారిగా భారీగా వరద నీరు గండిపేట్ చెరువులోకి చేరడంతో ప్రజలంతా అప్రమత్తం ఉండాలని ముందస్తుగానే అధికారులు హెచ్చరించి వరద నీటిని విడుదల చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉన్న నార్సింగి సర్వీస్ రోడ్డుపైకి భారీగా నీరు చేరడంతో గండిపేట్ ఉస్మాన్ సాగర్ చెరువు నీరు రోడ్డుపై నుంచి వెళుతున్నాయి వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందిగా ఉంది. నార్సింగి పోలీసులు సిబ్బంది ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగనీయకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసుకొని వాహనాల రాకపోకలకు గైడెన్స్ చేస్తున్నరు. మరోవైపు గండిపేట్ జలాశయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సందర్శించారు ముసి పక్కన నిర్మిస్తున్న ఓ భారీ నిర్మాణంలోకి వరద నీరు చేరుకుంది.

## ఈ నెల 30 నుంచి యువ తెలంగాణ కబడ్డి ఛాంపియన్ షిప్

హైదరాబాద్ ఆగస్టు 29, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో... ప్రతిష్టాత్మక యువ తెలంగాణ కబడ్డీ ఛాంపియన్షిప్ కు హైదరాబాద్ వేదిక కానుంది. ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 3 వరకు హైదరాబాద్లోని ఎల్బి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తుంది. ఈ గ్రాండ్ టోర్నమెంట్లో తెలంగాణ నుండి ఎనిమిది ప్రతిభావంతులైన జట్లు పాల్గొంటున్నాయని... భారత దేశ కబడ్డీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కసాని విరేష్ ముదిరాజ్ తెలిపారు. సాంప్రదాయ కబడ్డీ క్రీడల ద్వారా రాష్ట్ర యువత యొక్క ఆత్మ, బలం, శక్తిని ప్రదర్శిస్తాయని వెల్లడించారు. ఛాంపియన్షిప్ ప్రారంభ వేడుకకు... ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర క్రిడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి తో పాటు... అనేక మంది విశిష్ట అతిథులు, క్రీడా అధికారులు, ప్రముఖులు హాజరు అవుతారని పేర్కొన్నారు. తెలంగాణ అన్ని జిల్లాల నుంచి మొత్తం 560 మంది ఆటగాళు ్ళ హాజరు కాగా... అందులో 239 మంది ఆటగాళ్ళు షార్టిస్ట్ ఎంపిక చేయబడ్డారని తెలిపారు.

## విద్యుత్ తీగల్ తగిలి భవన నిర్మాణ కార్మికుడికి తీవ్ర గాయాలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 29, కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధి,సూరారం కాలనీ వెళ్లే దారిలో కరెంట్ వైర్లకు ఆనుకుని భవన నిర్మాణం జరుగుతోంది. భవనం కు అనుకుని ఉన్న విద్యుత్ తీగలు తగిలి కార్మికుడు కింద పడ్డాడు. భవన నిర్మాణ కార్మికుడికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. జీహెచ్ఎంసీ(టౌన్ ప్లానింగ్)అధికారుల పర్యవేక్షణ లోపం తో ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపణ.

## మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం:

రాజన్న సిరిసిల్ల ,ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ..ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

# పోటీకి సై అంటున్న యువత

మహబూబ్ నగర్, ఆగస్టు 29, స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పెట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పం చ్, ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామా ల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూనే రిజర్వేషన్లకు అను గుణంగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తు న్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుంచి అవకాశం రాకుంటేస్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు.గ్రా మాల వారిగా ఉన్న ఓట్లను పరిశీలిస్తూనే ఆ యా వర్గాల వారితో మంతనాలు జరుపుతూ పోటీకి సన్నద్ధ మవుతున్నారు. గతం లో పని చేసిన మాజీ ప్రజా ప్రతినిధులకు ధీ టుగానే పోటీ చేసేందుకు తగిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఉన్నత విద్యావంతులతో పాటు వ్యాపారాల్లో ఉన్నవారు ఈ పదవు లపై దృష్టిపెట్టి గట్టి ప్రయత్నాలు చేస్తున్నా రు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కలుస్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు. వనపర్తి, గద్వాల జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పె ట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పంచ్, ఎంపీ టీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవు తున్నారు. గ్రామాల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వ హిస్తూనే రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేసేందుకు ప్ర యత్నాలు చేస్తు న్నారు.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎ స్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుం చి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, మంత్రులను కలు స్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వ హించేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే వనపర్తి, గద్వాల జిల్లా పరిధిలో ఈ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టేందుకు అధికారులు ఆ దిశగా తమ పనులను చేసుకుంటున్నారు. ఆయా జిల్లాల పరిధి లో గ్రామాలకు అనుగుణంగా ఓటరు జాబి తా లను ప్రకటించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను కూడా సిద్ధం చేశారు. బ్యాలెట్ పేపర్ల పనులకు సంబందించిన ఆ ర్డర్ పనిని పూర్తి చేసే దిశలో ఉన్నారు.ప్రభు త్వం బీసీ రిజర్వేషన్ ను ప్రకటించి ఎన్నికలకు ఆదేశాలు ఇవ్వగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే వి ధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు . గ్రా మాల్లో సర్పంచ్ ఎన్నికలతో పాటు మండల స్థాయి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే విధంగా అన్ని సిద్ధం చేశారు. ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుండడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎక్కువ మంది యువ నేతలు సిద్ధమవుతున్నారు.గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీ టీసీలుగా పనిచేసిన వారితో పాటు కొత్తతరం నేతలు ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీ క్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కీలకం గా ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులపై దృష్టి పెట్టి పనులను చేసుకుంటున్నారు. ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.ఆయా పార్టీలో విద్యార్థి, యువజన విభాగాల్లో పనిచేసిన నేతలతో పాటు పార్టీ గ్రామ, మండల శాఖ, జిల్లా శాఖలో పనిచేసిన కీలక యువ నేతలు ఈ పోటీ కోసం ఏ ర్పట్లను చేసుకుంటు న్నారు. ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్లకు అనుగుణంగా గ్రామాల్లో పోటీకి సిద్ధమవుతు న్నారు.సర్పంచ్, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా ఎన్ని కయితే ఐదేళ్ల పా టు పదవుల్లో ఉండే అవకాశం ఉండటంతో యువకులు ఎక్కువగా దృష్టి పెట్టా రు. ఒక్కసారి స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ఎంపికయితే భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశం ఉండటంతో విద్యావంతులు, చేసుకునే యువత మొగ్గు చూపుతున్నారు.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన ముందస్తుగానే పోటీ కోసం యువ నాయకులు త మ ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఈ పదవులకు ఎంపీక అయితే రాజకీయంగా ఎదిగే అవకాశం ఉండటంతో ఎంతయినా ఖర్చు చే సేందుకు సిద్ధమవుతున్నారు. గడిచిన కొన్ని నెలలుగా గ్రామాల్లో ఉండి కార్యక్రమాల నునిర్వ హిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ సామాజిక స మీకరణాలకు అనుగుణంగా వారి మద్దతు ను కూడగట్టే ప్రయ త్నాలు చేస్తున్నారు.గ్రా మాల్లో కొంతమేర ఖర్చుపెడుతూ పోటీకి స న్నద్ధమవుతున్నారు. గ్రామాల్లో జరిగే పెళ్లిళ నుంచి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నా రు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకుంటే సతీమణులతో పాటు కుటుంబంలోని ఎవరినైనా పోటీలో ఉండే విధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జడ్పిటిసీ పదవులపై దృష్టి ప్రయత్నా లు చేస్తున్నారు. పోటికోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తున్నారు.అధికార పార్టీ నుంచే కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కూడా పోటీ కోసం ఎక్కువ మంది సి ద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఈ ఎన్నిక లపై తీసుకునే నిర్ణయం ఆధారంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది యువ నేతలు ఈ పార్టీల నుంచి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా పోటీకి సన్నద్ధమవు తున్నారు.గ్రామ స్థాయిలో సర్పంచ్ కీలకం కావడం వల్ల పనులు చేసే అవకాశం ఉంటుందని వారు భావిస్తున్నారు. పదవిలో ఉంటే అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఈ పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మొ త్తంగా జిల్లా పరిధిలో స్థానిక సంస్థలు ఎప్పు డు నిర్వహించిన సీనియర్ నేతలకు మాత్రం యువత నుంచి ఈ దఫా పోటీ తప్పే పరిస్థితి లేదు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముట్టడి...

జమ్మికుంట, ప్రజాక్రాంతి ఆగస్టు 29...న్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి, గురువారం ఉదయం రెండు గంటలు వర్షానికి అంబేద్కర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ లలో కొన్ని ఇళ్ళలోకి వరదనీరు చేరుతుంటే వరద ముంపు భాదితులు ఫోన్ చేసిన కమిషనర్ లిఫ్ట్ చేయలేదని, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, దృష్టికి భాదితులు తీసుకురాగా, స్పందించి కమిషనర్ కి ఫోన్ చేస్తే స్పందించలేదని, వరద ముంపు భాదితులు పెట్టిన వీడియోలు వివిధ ప్రెస్ గ్రూపులో కొలకాని రాజు పోస్ట్ చేయగా, ఆ వీడియో చూసిన కమిషనర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కి ఫోన్ చేసి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ, నువ్వు డబ్బులు ఇవ్వు అభివృద్ధి చేస్తా, అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కమిషనర్ బయటకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరానికి ముందే రెండు సంవత్సరాల పన్ను వసూలు చేసి రాష్ట్రంలోనే పన్ను వసూలు లో మొదటి స్థానంలో నిలిచిందని, మూడు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకున్న అని గొప్పలు చెప్పుకొంటున్న కమిషనర్ , ఈ మూడు నెలలుగా ఒక్క రూపాయి కేటాయించి కొత్తగా కాలువలు నిర్మించ లేరా? వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా,? లేక కమిషన్లు వచ్చే పనులే చేస్తారా అని నిలదీశారు, నిన్న మీరు ఫోన్ లో డబ్బులు ఇవ్వు పనులు చేస్తా అని నీకు అభివృద్ధి పనులు కావాలంటే ఆఫీసులో కూర్చోవడం కాదు, ప్రభుత్వం దృష్టి కి తీసుకు పోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్, రవిందర్, శ్రీవర్తి ప్రవీణ్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు పాల్గొన్నారు...

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో శ్రీ మహాగణపతికి మహా నైవేద్యం

కరీంనగర్ ఆగస్టు 29,గణనాధుని పూజ వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు భాగంగా వేడుకగా ఏర్పాటు చేసినటువంటి మహా నైవేద్య మహోత్సవ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాధునికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను చాలా గొప్పగా వేడుకగా, కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ చేయడం ఒక గొప్ప సాంప్రదాయంగా వస్తున్నదని వారు గుర్తు చేశారు. స్వామివారిని అన్నివేళల్లో కొలిచిన వారికి అన్ని వేళల్లో శుభాలతో పాటు విజయాలు కూడా సిద్ధిస్తాయని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెదలాలని ప్రేమ ఆప్యాయతలను పంచాలని వారు సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు సుమారు 120 రకాల నైవేద్యాలను స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించారు. స్వామి వారికి ప్రీతికరమైనటువంటి మోదకాలు, ఉండ్రాళ్ళు, పాయసం, చక్కెర పొంగలి, పులిహోర, జిలేబి, బాదుషా, శనిగలు, గరిజెలు, మక్క గారెలు, పూరి, చపాతి, చకినాలు, అప్పాలు, వివిధ రకాల పండ్లు, పండ్ల రసాలు, చాక్లెట్లు తదితర ప్రసాదాలను స్వామి వారికి సమర్పించడం జరిగిందని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య

మంచిర్యాల,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సందర్శించి వంటశాల సామాగ్రి నిలువ చేశారు ప్రదేశం భోజనశాల విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీ భవిష్యత్తు నిర్మాణం మీ చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి" అని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారుఅనంతరం భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కలెక్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్ మండల విద్యాధికారి కృష్ణమూర్తి ఫుల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎ. పి. ఎం. బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షమించేదే లే...

విజయవాడ, ఆగస్టు 29, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనలో చాలా మార్పు కనిపిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకెళ్లడంలో దృష్టి పెట్టడం పక్కన పెడితే మిగిలిన విషయాల్లో ఆయన ఖచ్చితంగా వ్యవహరిస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తీసుకోని రాజకీయ పరమైన నిర్ణయాలు ఈ సారి మాత్రం తీసుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ ఏమైనా తప్పులు చేస్తే వెంటనే చర్యలకు దిగేవారు కాదు. దానిపై సాగదీసేవారు. నాడు సోషల్ మీడియా ప్రభావం కూడా తక్కువగా ఉండటంతో అటువంటి ఘటనలపై నిజనిర్ధారణ కమిటీలను వేసేవారు. పార్టీ వారినే పంపి అందులో నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేసేవారు. అయితే అంతకు ముందు అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న పోచారం శ్రీనివాస రెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించారు. అంతే తప్ప మంత్రులు, ఎమ్మెల్యేలపై తీసుకున్న చర్యలు చాలా తక్కువనే చెప్పాలి. ఎక్కువగా పార్టీ క్రమశిక్షణ కమిటీ, నిజనిర్ధారణ కమిటీలను నియమించి కాలయాపన చేస్తూ ఆ ఘటన మర్చిపోయిన తర్వాత షరా మామూలయ్యేది. కానీ ఇప్పుడు అలా కాదు. వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల విషయం తెలిసిన వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత తాజాగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేయించారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఉండేవి కావని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. ఇక గతంలో ప్రజా సమస్యలపై ఎవరైనా ఆందోళనలు చేసినా వెంటనే స్పందించే వారు కాదు. అలాగే విపక్ష నేతలు వెళ్లి అక్కడ పర్యటనలు చేసినా పట్టించుకునే వారు కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు ఛార్జీల పెంపుదలపై ఆయన కఠినంగా వ్యవహరించారు నాడు. కానీ నేడు అలా కాదు. ఏ మాత్రం నిరసనలు, ఆందోళనలు కనిపించినా వెంటనే చంద్రబాబు రియాక్ట్ అవుతున్నారు. మిరప, పొగాకు, చిత్తూరు మామిడి రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో విపక్ష నేత అక్కడ పర్యటనలకు చేయకముందే ఆ సమస్యపై స్పందించారు. తాజాగా దివ్యాంగులను నెలకు పదిహేను వేల రూపాయల పింఛన్లు తొలగించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆందోళనకు దిగితే వెంటనే స్పందించి అర్హులైన అందరికీ ఇస్తామని ఆయనే చెప్పారు. ఇక స్మార్ట్ మీటర్ల విషయంలోనూ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు కమర్షియల్ భవనాలకే పరిమితం చేయడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. చంద్రబాబులో వచ్చిన ఈ మార్పు చూసిన పార్టీ సీనియర్ నేతలు మాత్రం ఆశ్చర్యపోతున్నారు. దసరా పండగకు భారీ బహుమతి ఇచ్చేందుకు సిద్ధమయింది. మూడు లక్షల ఇళ్ల లో గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించింది. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరిభామానాలను చూరగొనే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా ఈ దసరా పండగ నాడు మూడు లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.దసరాకు మూడు లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయించడంతో పాటు రానున్న సంక్రాంతి నాటికి మరో రెండు లక్షల ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఈ ఏడాది దాదాపు ఐదు లక్షల మంది ఇళ్లులేని పేదలకు సొంత ఇంటి కల సాకారమవుతుందని భావిస్తున్నారు. సొంత ఇంటికోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న పేదలకు ప్రభుత్వం తీపికబురు అందించినట్లయింది. వేగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పది లక్షల మందికి సొంత ఇళ్లను సమకూర్చాలన్న ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఉంది. . ఇందుకు అనుగుణంగా కేటగిరీలుగా విభజించి వాటిని పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో జరిపిన సర్వే ప్రకారం ఇప్పటి వరకూ ఆరు లక్షల మందికి సొంత ఇళ్లు కావాలని తేలింది. దీంతో వచ్చే ఏడాదికి ఆరు లక్షల మందికి సొంత ఇళ్లను అందించేలా ప్రణాళికలను రూపొందించారు. ఈ మేరకు అధికారులు పనులను ముమ్మరంపూర్తి చేశారు. ఇప్పటికే అనేక గృహాలు నిర్మాణానికి తుది దశకు చేరుకున్నాయి. మరికొన్నింటిలో చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి దసరా నాటికి పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అదే సమయంలో నిధులకు సంబంధించిన ఇబ్బందులు కూడా లేకపోవడంతో గృహ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

# పవర్ యత్నాలు...



విశాఖపట్టణం, ఆగస్టు 29, జనసేన మూడు రోజుల పండగకు కొనసాగుతోంది. విశాఖ నగరం ఇందుకు వేదిక అయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు రోజుల పాటు విశాఖ నగరంలోనే ఉండనున్నారు. జనసేన హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన తర్వాత తొలిసారి ఇంత భారీ స్థాయిలో సమావేశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో పాటు పార్టీ శ్రేణులు, నేతల్లో నెలకొన్న నైరాశ్యం పారదోలేందుకు పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ప్రయత్నించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులు ఈ సమావేశం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ సమావేశాల నుంచి ఏం సందిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకునే ప్రయత్నం పవన్ కల్యాణ్ చేయనున్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో వాటి ప్రభావం ఎంత మేరకు ప్రజల్లో ఉందన్న అంచనాలకు కూడా ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. పార్టీ అంతర్గత విషయాలపై కూడా పవన్ కల్యాణ్ పార్టీ నేతలలో చర్చించనున్నారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నేతల మధ్య సఖ్యత, సమన్వయం, సహకారం గురించి అడిగి తెలుసుకోనున్నారు. పదవుల విషయాన్ని పక్కన పెడితే అధికారుల తీరు గురించి కూడా ఆరా తీయనున్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి పది మంది చొప్పున ముఖ్య నేతలతో కూడా పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. ముఖాముఖి నిర్వహించే ఈ కార్యక్రమంలో 25 పార్లమెంటు నియోజకవర్గాల నుంచి నేతలు పాల్గొంటారు. వారితో నియోజకవర్గాల్లో కూటమి పరిస్థితితో పాటు విపక్ష వైసీపీపై ఎలాంటి అభిప్రాయం ఉందన్న విషయాన్ని కూడా పవన్ కల్యాణ్ తెలుసుకోనున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన సలహాలు, సూచనలు కూడా తీసుకుంటారు. అలాగే పార్టీ ఎమ్మెల్యేలతో జరిగే సమావేశాల్లో గత ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలు పెండింగ్ లో ఉన్నవాటిపై కూడా పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలతో చర్చించనున్నారు. ప్రధానమైన హామీల పరిష్కారానికి అవసరమైన నిధులు విడుదల చేయడానికి ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపు దిశగా పయనింప చేయడానికి పవన్ కల్యాణ్ ఈ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది.

# వరద నీటితో ఉరకలేస్తున్న గోదావరి

ఏలూరు,అఖండ గౌతమి గోదావరి వరద నీటితో ఉరకలేస్తోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఉపనదుల వరద నీరు గోదావరిలో చేరడంతో వరద నీటిమట్టం గంట గంటకూ పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటిమట్టం గురువారం సాయంత్రం 38.60 అడుగులుగా నమోదైంది. అక్కడ నీటి ప్రవాహం 7,45,596 క్యూసెక్కులు ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఈ నీటిమట్టం మరింతగా పెరిగి మొదటి ప్రమాద హెచ్చరికను దాటే అవకాశం ఉందని అంచనావేస్తున్నారు. భద్రాచలం వద్ద నీటిమట్టం 38 అడుగులు దాటడంతో ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో పలు గ్రామాలు తిరిగి జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై వరద బాధిత గ్రామాలకు నిత్యావసరాలు పంపే చర్యలు చేపట్టింది. గోదావరి వరద పోలవరం ప్రాజక్టుకు చేరడంతో స్పిల్వే వద్ద ఎగువన 31.420 మీటర్లు, దిగువన 22.410 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ఎగువ కాఫర్డాం వద్ద 31.950 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాం వద్ద 22.00 మీటర్ల నీరు ఉంది. దీంతో స్పిల్వే గేట్లు తెరిచి 7,41,269 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరి వరదతో కుకునూరు, వేలేరుపాడు మండలాలకే ప్రధానంగా ముప్పు పొంచి ఉంది.

# కుప్పంలో హిందల్కో

తిరుపతి, ఆగస్టు 29, అంతర్జాతీయ అల్యూమినియం తయారీ సంస్థ హిందల్కో ఆంధ్రప్రదేశ్‌లో అడుగిడుతోంది. హిందాల్కో ఇండస్ట్రీస్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పెట్టుబడిపెడుతోంది. రూ. 586 కోట్లతో ఒక అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్లాంట్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం అల్యూమినియం ఉత్పత్తులను మాత్రమే కాదు, యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్‌ల ఛాసిస్ (బాడీ) లను ప్రత్యేకంగా తయారు చేస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా ధృవీకరించలేదు కానీ.. కుప్పంలో ప్లాంట్ ఏర్పాటు దాదాపు ఖరారు అయింది.కుప్పంలో ఉన్న పాత అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను కొనుగోలు చేసిన హిందల్కో అక్కడ తన కార్యకలాపాలు మొదలుపెడుతుంది. ఏపీ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీ పాలసీ 2025-30 కు అనుగునంగా ఈ సంస్థ ఏర్పాటవుతోంది. 2026 చివరి నాటికి నిర్మాణం పూర్తవుతుందని.. 2027 నుంచి కార్యకలాపాలు మొదలవుతాయని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా షుమారు 600 ఉద్యోగాల కల్పన జరుగుతుంది. బెంగళూరులోని ఫాక్స్‌కాన్ ఫెసిలిటీకి కుప్పం సమీపంలో ఉంటుంది. ఈ అనుకూలతను ఉపయోగించుకుని కుప్పంలో యూనిట్ ప్రారంభం అవుతోంది.ఈ ప్రాజెక్ట్ కేవలం ఉద్యోగాల కల్పనకే పరిమితం కాదు. "మేక్ ఇన్ ఇండియా" మరియు "మేక్ ఫర్ ది వరల్డ్" అంటున్న భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఇది ఒక ముందడుగు. ఇంతకు ముందు ఐఫోన్ విడిభాగాలను దిగుమతి చేసుకుని ఇక్కడ అసెంబ్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఆ ఫోన్లలో ఉపయోగించే చాసిస్‌ను ఇక్కడే తయారు చేస్తుండటం ఐఫోన్ మేకింగ్ ఇన్ ఇండియా డ్రీమ్‌లో కీలకమైన అంశం.ఆదిత్య బిర్లా గ్రూప్ లో ఒక ప్రముఖ సంస్థ అయిన హిందాల్కో, అల్యూమినియం మరియు రాగి ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది.. ఆటోమొబైల్స్, విమానాలు, ప్యాకేజింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాలకు ఈ సంస్థ కీలకమైన ఉత్పత్తులను అందిస్తుంది.యాపిల్ ఫోన్ల తయారీ యూనిట్‌ను ఏపీకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారు. తైవాన్‌కు చెందిన ఈ ఎలక్ట్రానిక్ కాంట్రాక్ట్ కంపెనీ భారత్‌లో విస్తరణకు ప్రణాళికలు వేసుకుంటోంది. ఇప్పటికే ఏపీలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. శ్రీ సిటీలో ఫాక్స్‌కాన్‌ను అసెంబ్లింగ్ యూనిట్ ఉంది. అప్పట్లో ఇక్కడ ఐఫోన్ టెస్టింగ్, అసెంబ్లింగ్ చేశారు. ఇంకా శ్రీపెరంబదూర్, బెంగళూరులో కూడా ఫాక్స్‌కాన్ ఫెసిలిటీస్ ఉన్నాయి. ఇటీవలనే యూపీలో యూనిట్ ప్రారంభించడానికి సన్నాహకాలు చేస్తున్నారు. అయితే వియత్నాం తరహాలో పెద్ద ఎత్తున మాన్యుఫాక్చరింగ్ చేసేందుకు ఫాక్స్‌కాన్ సిటీని నిర్మించాలని ఆ కంపెనీ యోచిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం చాలా రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి.ఇప్పటికే కుప్పంలో వ్యవసాయాధారిత పరిశ్రమలు కొన్ని ఉన్నాయి. హిందాల్కో అక్కడ అడుగుపెడితే.. మరిన్ని పరిశ్రమలు అక్కడకు రావడానికి ఆస్కారం ఉంది. ఈ మధ్యనే నెల్లూరు-బెంగళూరు హైవే నుంచి కుప్పంకు నాలుగు వరుసల రహదారి నిర్మించారు. బెంగళూరుకు అతి దగ్గరగా ఉండటంతో దీనిని పారిశ్రామిక కేంద్రంగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నారు.

# పవర్ వాడేసుకుంటున్న మోషే రాజు...

విజయవాడ, ఆగస్టు 29, ఏపీలో కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. దూకుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రాజకీయంగా కూడా అత్యంత బలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. కూటమి అంటేనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భయపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక నేత మాత్రం టిడిపి కూటమికి లెక్కచేయడం లేదు. డోంట్ కేర్ అంటూ తేల్చి చెబుతున్నారు. కూటమికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు సరి కదా.. ఏకంగా ప్రభుత్వాన్ని ఢీకొట్టేలా వ్యవహరిస్తున్నారు. పోనీ పవర్ ఫుల్ నాయకుడు అనుకుంటే అది కాదు. వైసిపి పట్ల అంత అభిమానం ఎందుకంటే.. జగన్ పిలిచి మరి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఎవరా నేత? అంటే.. మండలి చైర్మన్ కొయ్య మోసేన్ రాజు.తాజాగా శాసనమండలి కార్యదర్శి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీ పదవి పొందిన జయ మంగళం వెంకటరమణ కొద్ది నెలల కిందట జనసేనలో చేరారు. వైసిపి ద్వారా తనకు వచ్చిన ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు. నెలల తరబడి పెండింగ్లో పెట్టారు. దీంతో జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం శాసనమండలి కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది. దీంతో మండలి చైర్మన్ మోసేన్ రాజు వ్యవహార శైలి మరోసారి చర్చకు వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ పరాజయం ఎదురయింది. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు సైతం బయటకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో జగన్ పేరు సైతం వినిపిస్తోంది. ఇటువంటి సమయంలో కూడా మండల చైర్మన్ మోసేన్ రాజు కఠినంగా వ్యవహరిస్తుండడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండడం మాత్రం చర్చకు దారితీస్తోంది.మండలి చైర్మన్ మోసేన్ రాజు గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు మోసేన్ రాజు. 1987లో భీమవరం పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిచారు. వరుసగా నాలుగుసార్లు కౌన్సిలర్ అయ్యారు. 2009లో కొవ్వూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో పశ్చిమగోదావరి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కానీ జగన్ పిలుపుమేరకు 2010లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉండి శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జిగా కూడా వ్యవహరించారు. 2021 జూన్ 14న ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అదే ఏడాది నవంబర్లో మండలి చైర్మన్గా మోసేన్ రాజును నియమించారు జగన్మోహన్ రెడ్డి. ఏకంగా క్యాబినెట్ హోదా కల్పించారు. ఆ కృతజ్ఞతతోనే ఎన్ని రకాల ఒత్తిళ్లు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదు. ఆమోదించిన మరుక్షణం ఓ ఆరు ఎమ్మెల్సీ స్థానాలు టిడిపి కూటమి ఖాతాలో పడతాయి.ప్రస్తుతం మండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత కొనసాగుతోంది. గత ఎన్నికల ఫలితాలు వచ్చిన సమయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జాఖియా ఖానం, జయ మంగళం వెంకటరమణ వంటి వారు రాజీనామా చేశారు. కేవలం కూటమి ఖాతాల్లో ఎమ్మెల్సీ పదవులు పడేందుకే వీరంతా రాజీనామా బాట పట్టారు. అయితే దీనిని గ్రహించిన మండలి చైర్మన్ మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించడం లేదు. అందుకే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు శాసనమండలి కార్యదర్శికి నోటీసులు జారీచేసింది. దీనికైనా మూసేన్ రాజు స్పందిస్తారో? లేదో? చూడాలి.

# వచ్చేస్తున్న ఫ్యామిలీ కార్డులు

గుంటూరు, ఆగస్టు 29, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలను పట్టాలు ఎక్కించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈ తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డ్, ఆధార్ కార్డు మాదిరిగా.. ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయించారు. స్వయంగా ఆ విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం అని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు చంద్రబాబు. పాలనను గాడిలో పెడుతూనే.. సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు. అధికారంలోకి వచ్చింది మొదలు సంక్షేమ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచి.. తనకంటూ ఒక కొత్త ముద్రను చాటుకున్నారు చంద్రబాబు. గతానికి భిన్నంగా వ్యవహరించారు. మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ఏకకాలంలో నాలుగు వేల రూపాయలకు పెంచి చూపించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అసలు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ దానిని సుసాధ్యం చేసి చూపించారు చంద్రబాబు.చంద్రబాబు ట్రాక్ రికార్డును చూసుకుంటే పాలనాపరంగా ముద్ర చాటుకున్నారే తప్ప సంక్షేమ పథకాల విషయంలో.. పెద్దగా ప్రభావం చూపింది తక్కువ. కానీ 2019, 2024 మధ్య జరిగిన పరిణామాలు ఆయనలో మార్పుకు కారణమయ్యాయి. ప్రజలు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లు అర్థమైంది. అందుకే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకే ఈ తరహా హామీలు ఇచ్చారని అంతా భావించారు. చివరకు సొంత పార్టీ శ్రేణులతో పాటు కూటమి పార్టీల శ్రేణులు కూడా అలానే భావించాయి. కానీ అనూహ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు చంద్రబాబు. ముఖ్యంగా పింఛన్ మొత్తాన్ని 3,000 నుంచి 4 వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబుదే. అంతకుముందు జగన్మోహన్ రెడ్డి ఏడాదికి రూ.250 పెంచుకుంటూ పోతూ.. మూడు వేల రూపాయలకు చేరుకున్నారే తప్ప.. ఏకకాలంలో పెంచలేకపోయారు. కానీ చంద్రబాబు మాత్రం మూడు వేల రూపాయల నుంచి ఏకకాలంలో 4వేల రూపాయలకు పెంచారు. మూడు నెలల బకాయిని సైతం అందించారు. అంతటితో చంద్రబాబు సంక్షేమం ఆగలేదు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆపై అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటి పథకాలను అమలు చేశారు.అయితే చంద్రబాబు అమలు చేసిన పథకాల విషయంలో ప్రత్యర్థులు విరుద్ధంగా ప్రచారం చేశారు. ప్రధాన పథకాలను విస్మరించి.. తక్కువ ఖర్చుతో కూడిన పథకాలను మాత్రమే అమలు చేశారని ఆరోపణలు చేశారు. అందుకే చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రధానమైన పథకాలకు శ్రీకారం చుట్టారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల చొప్పున సాయం అందించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి కేంద్రం అమలు చేసిన పీఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలు అందించగలిగారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సైతం మొదలుపెట్టారు. ఏకకాలంలో 5 ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. తద్వారా సూపర్ సిక్స్ పథకాల్లో దాదాపు అన్ని పథకాలను అమలు చేశారు. ఇప్పుడు రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులు కింద మార్చి అందించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు ఇన్ని చేసిన చంద్రబాబు.. వారు గుర్తించే విధంగా సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఎంత వర్తించిందో తెలియజెప్పే విధంగా ఫ్యామిలీ కార్డ్ అందించాలని నిర్ణయించారు. ఒకవైపు అభివృద్ధి.. మంచి పాలన అందించి.. ఇప్పుడు ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రతి కుటుంబం ఎంత లబ్ధి పొందిందో.. వారికి తెలియజెప్పే విధంగా తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.

# సుగాలి ఇష్యూ లిట్మస్ టెస్ట్....

కర్నూలు, ఆగస్టు 29, సోషల్ మీడియా హోరెత్తుతోంది. పవన్ న్యాయం చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.. 'సుగాలి ప్రీతి' తల్లి ఆమరణ దీక్షకు రెడీ కావడంతో అన్నీ వేళ్లు పవన్ కళ్యాణ్ వైపే చూపిస్తున్నాయి. గత ఎన్నికల వేళ ఏ వివాదాన్ని అయితే తీసుకొని రాజకీయంగా మైలేజ్ పొందిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఇప్పుడే అదే ఆయన మెడకు చుట్టుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుగాలి ప్రీతి కేసు మరోసారి కీలక చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ విషయంలో వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.గత ఎన్నికల సమయంలో, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు, సుగాలి ప్రీతి తల్లికి 'తొలి సంతకం సుగాలి ప్రీతి కేసుపైనే ఉంటుంది' అని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అయితే, డిప్యూటీ సీఎం అయ్యి 14 నెలలు దాటినా, ఈ హామీ నెరవేరకపోవడం గమనార్హం. ప్రస్తుతం సుగాలి ప్రీతి తల్లి జనసేన రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధమవడం పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికే పెద్ద సవాలుగా మారింది.ఒక రాజకీయ నాయకుడు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, అది వారి విశ్వసనీయతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పవన్ కళ్యాణ్ స్వయంగా లేవనెత్తిన ఈ సున్నితమైన అంశంపై ఇప్పుడు మౌనం వహించడం, 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాడుకున్నారు, అధికారంలోకి వచ్చాక మర్చిపోయారు' అనే అపోహలను బలపరుస్తోంది. ఈ వ్యాఖ్య సుగాలి ప్రీతి తల్లి నుండి రావడం ఆయనకు మరింత ఇబ్బందికరంగా మారింది.జనసేన-టీడీపీ కూటమి అధికారంలో ఉన్నందున, పవన్ కళ్యాణ్ మౌనం కేవలం ఆయన వ్యక్తిగత ప్రతిష్టనే కాకుండా, మొత్తం కూటమి యొక్క ఇమేజ్‌ను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజల్లో నమ్మకాన్ని నిలుపుకోవాలంటే, నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.సుగాలి ప్రీతి తల్లి ఉద్యమం మరింత ఉధృతమైతే, మీడియా, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తాయి. అప్పుడు పవన్ కళ్యాణ్ 'హామీలు ఇచ్చి నెరవేర్చని నాయకుడు' అనే ముద్ర నుండి బయటపడటం చాలా కష్టమవుతుంది. ఇది భవిష్యత్ ఎన్నికలలో జనసేన ? కూటమికి నష్టం కలిగించవచ్చు.మొత్తంమీద, సుగాలి ప్రీతి కేసు పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికి ఒక లిట్మస్ టెస్ట్. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, ఆయన విశ్వసనీయత దెబ్బతినడం ఖాయం. ఈ సమస్యపై తక్షణమే స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే, ఆయన రాజకీయ భవిష్యత్తుకు డ్యామేజ్ తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. లక్ష్మీ గార్డెన్ లో రాజు నాయక్, పార్వతి దంపతులు నివసించేవారు. వీరి కుమార్తె సుగాలి ప్రీతి భాయి కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదివేందుకు చేరింది. అక్కడ చదువుతుండగానే 2017 ఆగస్టు 19న ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయినట్లు పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించింది.

# రోజూ చపాతి తిని విసిగిపోయారా?- ఇవి ట్రై చేయండి: టేస్టుకు టేస్టు హెల్తుకు హెల్తు



చపాతీలు అనగానే ఠక్కున మనకు గుర్తుకు వచ్చేది గోధుమపిండితో తయారు చేసినవే. రోజూ ఇవే చపాతీలు తినడం కొంత విసుగ్గానే అనిపిస్తుంటుంది చాలామందికి. అలాంటి సమయంలో దీనికి ప్రత్యామ్నాయంగా జొన్న, రాగి పండితో తయారు చేసిన చపాతీలను తీసుకోవచ్చు. అవి మంచి పోషకాలను కూడా అందిస్తాయి. వీటితో పాటు క్వినోవా, వోట్స్ వంటి పోషకాలతో కూడిన చిరు ధాన్యాలను కూడా పిండిగా మార్చుకుని చపాతీలు వేసుకోవచ్చు. జీర్ణక్రియ మెరుగుపడటానికి తరచూ పిండి రకాలను మార్చడం మంచిదే. గోధుమ హానికరం కానప్పటికీ, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలతో మార్చడం వల్ల బరువు తగ్గడానికి మంచి ఫలితాలు వస్తాయి. " బరువు తగ్గడం అంటే చపాతీలను తినడాన్ని వదిలివేయాలనుకోవడం కాదు. గోధుమకు ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవడమే. జొన్న, రాగి, సజ్జ, వోట్స్, క్వినోవా, బార్లీ అన్నీ గోధుమ కంటే పోషక ప్రయోజనాలను అందిస్తాయి. గోధుమ పిండి: సంప్రదాయ ఆధారం గోధుమ పిండితో చపాతీలు చేసుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ప్రోటీన్, ఫైబర్ ఉంటాయి. చిరు ధాన్యాలతో పోల్చితే గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది- పెద్దగా అనారోగ్యకరమైనది కానప్పటికీ గోధుమ పిండిని ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరిగడానికి కారణమౌతుంది. బరువు పెరగడం వంటివి సంభవిస్తుంటాయి. భారత్ కు పాకిస్థాన్ వార్నింగ్" జొన్న పిండి: గ్లూటెన్ రహితం.. జొన్న. ఫైబర్ అధికంగా ఉంటుంది ఇందులో. నెమ్మదిగా జీర్ణమవుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. దీని కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఆకస్మిక చక్కెర పెరుగుదలను నిరోధిస్తాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునే వారికి గోధుమ కంటే బెటర్ ఆప్షన్.స్వదేశంలో ట్రంప్ కు షాకులు..!" రాగిలో కాల్షియం, ఐరన్, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. దీని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా పొట్ట కొవ్వును తగ్గించాలనుకునే వారు దీన్ని విరివిగా వినియోగించవచ్చు. రాగి పిండితో తయారు చేసిన చపాతీలను రోజూ తీసుకోవచ్చు. సజ్జ పిండి.. సజ్జలో ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. వీటి పిండితో చేసిన చపాతీలను రోజూ తీసుకోవచ్చు. జీర్ణక్రియ మెరుగుపరుస్తాయి. శరీరానికి కావాల్సిన ఎనర్జీని ఇస్తాయి. బరువు తగ్గడానికీ సహాయపడతాయి. వోట్స్ పిండి వోట్స్‌లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపులో జెల్ లాగా ఏర్పడుతుంది. వోట్స్ పిండితో తయారు చేసిన చపాతీలు గోధుమ రోటీల కంటే మృదువుగా, తేలికగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహకరిస్తాయి. దీంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తాయి. క్వినోవా పిండి క్వినోవా పిండి గ్లూటెన్ రహితం. అన్ని అవసరమైన అమైనో ఆమ్లాలతో కూడిన పూర్తి ప్రోటీన్‌ను అందిస్తుంది. ఇది కొవ్వును తగ్గించగలదు. అదే సమయంలో కండరాలు ఆరోగ్యంగా ఉండటానికీ సహాయపడుతుంది. బార్లీ పిండి బార్లీ పిండిలో బీటా-గ్లూకాన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించే కరిగే ఫైబర్. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియ మెరుగుపడటానికి, బరువు నియంత్రణకు సహాయపడతాయి. ఈ వ్యాసం సమాచార ప్రయోజనాల కోసం మాత్రమే. జొన్న, రాగి వంటి ప్రత్యామ్నాయ పిండిలు బరువు నిర్వహణకు సహాయపడవచ్చు, వాటిని సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా తీసుకోవాలి.

# మిరియాలు ఇలా తీసుకుంటే ఎన్నో అనారోగ్య సమస్యలు దూరం..!!



మిరియాలు. ప్రతీ ఇంటా ఖచ్చితంగా ఉంటాయి. ఇవి రుచికే కాదు, ఆరోగ్య పరంగానూ ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. నల్ల మిరియాలను 'బ్లాక్ గోల్డ్' గా పిలుస్తారు.వీటిలో సి, కె విటమిన్లు, ఫైబర్, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మిరియాల్లోని యాంటీ ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియాల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు సమృద్ధిగా ఉండటంతో ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. మిరియాల్లో ఉన్న గుణాలు ఆరోగ్య పరంగా మేలు చేస్తాయి. మిరియాల్లో జీర్ణరసాలు, ఎంజైమ్?ల ఉత్పత్తిని ప్రేరేపించి, ఆహారం త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని పైపెరిన్ అనే క్రియాశీలక సమ్మేళనం పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. ఇందులోని ప్రధాన ఆల్కలాయిడ్ భాగం పైపెరిన్ అభిజ్ఞా మెదడు పనితీరులో సహాయపడతుంది. మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. మిరియాలు శ్లేష్మాన్ని తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. జ్వరాలు, గ్యాస్ట్రిక్, శ్వాసకోశ, మూత్ర వ్యాధుల ఆయుర్వేద చికిత్సలో దీనిని వినియోగించే వారని అధ్యయనంలో పేర్కొంది. మిరియాలు శరీరంలో మెటబాలిజంను పెంచి, కొవ్వును వేగంగా కరిగించడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. నల్లమిరియాలు బరువు తగ్గడంలో సహాయపడతాయని, అంతేకాకుండా సైనస్, ఉబ్బసం, నాసికా రద్దీని నయం చేస్తుందని, ఇది క్యాన్సర్, గుండె, కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని ప్రముఖ జర్నల్?ప్రచురించింది. మిరియాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. మిరియాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా చూసి, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు వెల్లడించారు. అంతేకాకుండా కాలేయాన్ని శుభ్రం చేసి, దాని పనితీరును మెరుగుపరచడంతో పాటు ఫ్యాటీ లివర్ సమస్యను కూడా అదుపులో ఉంచుతుందని పేర్కొన్నారు.

# ఈ 8 ఫుడ్స్ తింటే డెంగీ జ్వరం రమ్మన్నా రాదు భయ్యా ..

వర్షాకాలం వచ్చిందంటే చాలు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు విపరీతంగా పెరిగిపోతుంటాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అలాగే తెలుగు రాష్ట్రాల్లో డెంగీ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. సాధారణంగా వైరల్ ఫీవర్ అయితే తేలికపాటి లక్షణాలు కనిపిస్తాయి. కానీ డెంగీలో అలాకాదు. ఈ వ్యాధిలో సాధారణతో పాటు తీవ్రమైన లక్షణాలు ఉంటాయి. మరి అవి ఏంటి? వాటిని ఎలా గుర్తించాలి? డెంగీ, వైరల్ జ్వరాల బారిన పడకుండా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలి ? డెంగీ ఫీవర్ (జ్వరం) అనేది డెంగీ వైరస్ వల్ల కలిగే ఒక వైరల్ వ్యాధి. ఇది దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది. టైగర్ దోమ పగలు పూట కుట్టినపుడు మాత్రమే డెంగీ జ్వరం వస్తుంది. తొలుత చలి, ఒళ్లు నొప్పులు, కంటి వెనకభాగంలో నొప్పి. నీరసం అధికంగా ఉంటుంది. చర్మంపై దురద వస్తుంది. రెండో దశలో జ్వరం తగ్గిన తర్వాత రెండు రోజులకు తెల్ల రక్త కణాలు, ప్లేట్ లెట్లు తగ్గిపోతాయి. ఇది కూడా వైరల్ జ్వరం లాంటిదే. ఇక డెంగీ వ్యాధిలో మరికొన్ని లక్షణాలను గమనిస్తే.. అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, దద్దుర్లు, వికారం , వాంతులు ఉంటాయి. దీనికి నిర్దిష్ట చికిత్స లేదు. విశ్రాంతి తీసుకోవడం.. పుష్కలంగా ద్రవాలు తాగడం.. అలాగే లక్షణాల నుంచి ఉపశమనం పొందడం ద్వారా చికిత్స చేస్తారు. ' అయితే మనం తీసుకునే ఆహారం కూడా ప్రస్తుతం విష జ్వరాల నుంచి రక్షిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి ఎలాంటి జ్వరాలు వచ్చినా శరీరం



తట్టుకుంటుందని చెబుతున్నారు. వాటిలో మొదటిది బొప్పాయి పండు. బొప్పాయి బొప్పాయిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఎంజైమ్ లు పుష్కలంగా ఉంటాయి. అంతేకాక ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అలాగే రోగనిరోధక శక్తిని పెంచడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడటం, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడం, చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను బొప్పాయి అందిస్తుంది. అలాగే ఇది రక్తపోటును నియంత్రించడంలో, వాపును తగ్గించడంలో, మహిళల ఋతు చక్రంను క్రమబద్ధీకరించడంలో కూడా సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. పసుపు భారతీయులు ప్రతి వంటకంలో పసుపును వినియోగిస్తారు. పసుపు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్, క్యాన్సర్ ను నివారించడం వంటి అనేక అనారోగ్య సమస్యలకు పసుపు సంజీవినిగా పనిచేస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గా ఉపయోగపడుతుంది" సిట్రస్ పండ్లు సిట్రస్ పండ్లుగా భావించే నారింజ, నిమ్మ, ద్రాక్ష, జామ పండ్లలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడి చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అంతేకాక సిట్రస్ పండ్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వాపును తగ్గించగలవు. వీటిలో ఫైబర్, ఫోలేట్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆకు కూరలు ఆకుకూరలలో విటమిన్ ఎ, సీ, కే, ఫోలేట్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గుండె జబ్బులు, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి వాటిని తగ్గిస్తాయి. ఆకుకూరలు ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. బెర్రీలు బెర్రీల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ , ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కణాల నష్టాన్ని నివారిస్తాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు వంటి వివిధ రకాల బెర్రీలు పెద్ద ప్రేగు క్యాన్సర్, చిత్త వైకల్యం వంటి వ్యాధుల నివారణలో సహాయపడతాయి. అలాగే బెర్రీలు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. నట్స్ నట్స్ గుండె ఆరోగ్యానికి, బరువు నియంత్రణకు, ఎముకల బలానికి సహాయపడతాయి. వీటిలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. నట్స్ తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇన్సులిన్ నిరోధకత మెరుగుపడుతుంది. బాదం, పిస్తా, వాల్ నట్స్, బ్రెజిల్ నట్స్ వంటి వివిధ రకాల నట్స్ వివిధ పోషకాలను అందిస్తాయి. గ్రీన్ టీ గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని కణాల నష్టం నుండి రక్షిస్తాయి. బరువు తగ్గడానికి సహాయపడతాయి. గుండె, ఎముకలు, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అలాగే గ్రీన్ టీ బరువు నిర్వహణ, చర్మం వాపు , టైప్ 2 డయాబెటిస్ ప్రమాదానికి సహాయపడుతుంది. వెల్లుల్లి వెల్లుల్లి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించగలదు. సాధారణ జలుబు నుండి రక్షిస్తుంది.¯ సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పచ్చి వెల్లుల్లి క్రమం తప్పకుండా తినడం వల్ల పొట్ట, ప్రోస్టేట్, రొమ్ము వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.


# మాంసానికి ప్రత్యామ్నాయం.. ఇది తింటే బరువుకు చెక్, గుండె ఆరోగ్యం



భారతదేశంలో శాకాహారులకు ప్రోటీన్ మూలంగా మీల్ మేకర్ ఎంతగానో దోహదం చేస్తుంది . అధిక ప్రోటీన్ కంటెంట్ కోసం ప్రసిద్ధి చెందిన మీల్ మేకర్ ను సోయాబీన్ల నుండి ఉత్పత్తి చేస్తారు. ఇవి మాంసాహారులకు మాంసంలా, శాకాహారులకు మాంసానికి పోషకమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. మీల్ మేకర్ ముఖ్యమైన అమైనో ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిని శాకాహార భోజనం చేసేవారికి, శరీరానికి మంచి ప్రోటీన్ కావాలని కోరుకునేవారికి అద్భుతమైన ఎంపికగా చెప్పవచ్చు. మీల్ మేకర్ లో ఈ పోషకాలు మీల్ మేకర్ లో కేవలం ప్రోటీన్ అధికంగా ఉండటమే కాకుండా కొవ్వు తక్కువగా ఉంటాయి. మీల్ మేకర్ ను ఆహారంలో భాగంగా చేసుకుంటే ఇది బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. వీటిలో కొలెస్ట్రాల్ ఉండదు. ఇవి జీర్ణక్రియకు సహాయపడే ఫైబర్‌తో నిండి ఉండడం వల్ల ఇది తింటే ఎక్కువ ఆకలి కాకుండా ఉంటుంది. అదనంగా, అవి కాల్షియం, ఐరన్ వంటి విటమిన్లు మరియు ఖనిజాలను అందిస్తాయి. మాంసానికి ప్రత్యామ్నాయంగా మీల్ మేకర్ మీల్ మేకర్ మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయి.మీల్ మేకర్ ను వివిధ వంటకాలలో ఉపయోగించవచ్చు. కూరల నుండి ఫ్రై వరకు ఉపయోగించవచ్చు .మీల్ మేకర్ మాంసం యొక్క వాసనను కలిగి ఉండి మాంసానికి ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంది. ఈ అనుకూలత వాటిని భారతీయ వంటగదుల్లో ఇష్టమైన పదార్థంగా మార్చుతుంది. వివిధ వంటకాల అభిరుచులకు అనుగుణంగా ఉంటుంది. మీల్ మేకర్ తో బరువుకు చెక్, గుండె ఆరోగ్యం ప్రస్తుతం మన దేశంలో మీల్ మేకర్ వంటి మొక్కల ఆధారిత ప్రోటీన్లకు డిమాండ్ పెరుగుతోంది. చాలామంది తమ ఆరోగ్యం కోసం శాకాహార ఆహారపు అలవాట్లను స్వీకరించడంతో, ఈ ఉత్పత్తుల మార్కెట్ బాగా పెరుగుతుంది. చాలామంది మీల్ మేకర్ ను తమ ఆహారంలో భాగంగా చేసుకుంటున్నారు. ఇది తింటే బరువు తగ్గడం మాత్రమే కాకుండా గుండెకు కూడా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. మెనోపాజ్ దశలోని వారికి మీల్ మేకర్ తో ప్రయోజనాలు వీటిలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. మీల్ మేకర్ తింటే మెనోపాజ్ దశలో మహిళలు యోని పొడిబారడం, మూడ్ స్వింగ్స్ రావడం, నిద్ర భంగం కలగడం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలను తగ్గించుకోవడానికి వీలవుతుంది.

# పీరియడ్స్ ఆపడం కోసం టాబ్లెట్స్.. 18 ఏళ్ల విద్యార్థినికి ఏం జరిగిందంటే

యువతులకు, స్త్రీ లకు నెలసరి ( పీరియడ్స్ ) రావడం సహజమే. ప్రస్తుతం యువతులు, ముఖ్యంగా పండుగలు, వివాహాలు, లేదా ఇతర ముఖ్యమైన కార్యక్రమాల కోసం పీరియడ్స్‌ను ఆలస్యం చేయడానికి హార్మోన్ల మాత్రలను కొందరు వాడుతున్నారు. అయితే ఓ 18 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థిని కూడా ఇలానే టాబ్లెట్స్ వాడి.. ఆ తర్వాత కాలు నొప్పి, వాపుతో ఆస్పత్రిలో చేరి చివరికి మరణించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. 'రీబూటింగ్ ది బ్రెయిన్' అనే పోడ్‌కాస్ట్‌లో వాస్కులర్ సర్జన్ డాక్టర్ వివేకానంద్ ఈ హృదయ విదారక సంఘటన గురించి వివరించారు. ఏం చెప్పారంటే.. ఒక 18 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థిని కాలు, తొడ నొప్పితో ఆసుపత్రికి వచ్చింది. తల్లిదండ్రులు అందుబాటులో లేరని.. 'పూజ ఉండటం వల్ల పిరియడ్స్ ఆపడానికి కొన్ని హార్మోన్ల మాత్రలు తీసుకోవలసి వచ్చిందని చెప్పిందన్నారు. అది ఆమెకి ఒక కారణమని.. క్లాట్ దాదాపు బొడ్డు వరకు ఉందని స్కాన్ ద్వారా తెలిసిందని,, కేవలం 3 రోజులు మాత్రమే ఆమె మాత్రలు తీసుకుందని వివరించారు. వెంటనే కుటుంబ సభ్యులతో మాట్లాడాలని చెప్పి.. ఆమె తండ్రితో మాట్లాడినట్టు తెలిపారు. ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయడం చాలా ముఖ్యమని వివరించానని.. కానీ ఆమె తల్లి వద్దని, రేపు ఉదయం వస్తానని చెప్పడంతో ఆగిపోయినట్టు చెప్పారు. కానీ దురదృష్టవశాత్తు, అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఫోన్ వచ్చిందని.. ఆ అమ్మాయిని అత్యవసర విభాగానికి తరలించగా.. అప్పటికే శ్వాస తీసుకోవడం లేదని వాపోయారు.




# అలాంటి పాత్రలు కావాలంటున్న నాని బ్యూటీ.. వర్కౌట్ అవుతుందా?



చాలామంది నటీనటులు ఎన్ని సినిమాల్లో నటించినా కూడా తమకి నచ్చే జానర్ లు,పాత్రలు కొన్ని ఉంటాయి. అలాంటి సినిమాల్లో నటించి తమ డ్రీమ్ ఫుల్ ఫిల్ చేసుకోవాలి అనుకుంటారు.అలా తాజాగా నాని హీరోయిన్ కూడా నా టార్గెట్ అదే అని..అలాంటి సినిమాలు చేయడం ఇష్టం అంటోంది. మరి ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో కాదు కోమలి ప్రసాద్.. శైలేష్ కొలను డైరెక్షన్లో వచ్చిన హిట్ మూవీ ఫ్రాంచైజీస్ ఎంత బాగా హిట్ అయ్యాయో చెప్పనక్కర్లేదు.విశ్వక్ సేన్ తో మొదలైన హిట్ ది ఫస్ట్ కేస్,అడివి శేష్ తో హిట్ ది సెకండ్ కేస్, నానితో హిట్-3 ఇలా కొనసాగుతూ వచ్చాయి.అంతేకాదు శైలేష్ కొలను మైండ్లో ఇంకా చాలా సీక్వెల్స్ కూడా ఉన్నాయి అని చెప్పుకొచ్చారు. అలా శైలేష్ కొలను ఇప్పటివరకు చేసిన ఈ మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ కూడా పోలీస్ ఆఫీసర్ పాత్రలో అడివి శేష్ అలాగే నాని పక్కన కనిపించింది. అయితే ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ సహాయకపు పాత్రలో నటించగా.. దాని గురించి తాజాగా సోషల్ మీడియాలో ఒక నెటిజన్ పోస్ట్ పెట్టారు. మీరు హిట్ ఫ్రాంచైజీలో సహాయకపు పాత్రలో నటిచినందుకు బాధపడకండి.ఇలాంటి పోలీస్ పాత్రలో నటించే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. మీరు ఆ పాత్ర కోసం చాలా కష్టపడి.. ఆ పాత్రలో చాలా బాగా నటించారు అని పోస్ట్ పెట్టాడు.అలాంటి పాత్రలు చేయాలని ఉంది – కోమలి ప్రసాద్సదరు నెటిజన్ పెట్టిన పోస్ట్ కి కోమలి ప్రసాద్ రిప్లై ఇస్తూ.. "నేను హిట్ ఫ్రాంచైజీలో భాగమైనందుకు ఎప్పుడు బాధపడలేదు.అంతేకాదు ఈ సినిమాలో నటించినందుకు చాలా హ్యాపీగా ఉన్నాను. అలాగే ఒక పెద్ద హీరో పక్కన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించడం మామూలు విషయం కాదు.. ఇలాంటి అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. కానీ నాకు ఈ ఛాన్స్ వచ్చినందుకు ఎంతో ఆనందగా ఉన్నాను. అలాగే నాకు వచ్చిన ఈ ఛాన్స్ నా పాత్ర గురించి ప్రేక్షకులకు తెలుసు.. హిట్ ఫ్రాంచైజీలో నటిస్తున్న సమయంలో నా నటనను మెచ్చి ఎంతో మంది అభిమానులకు నేను దగ్గరయ్యాను.. హిట్ ఫ్రాంచైజీ తర్వాత ఇలాంటి విభిన్న సినిమాలు ఎన్నో నటించగలను అనే నమ్మకం నాలో కలిగింది. నాకు ఉన్న డ్రీమ్.. ఏంటంటే ఐకానిక్ మార్షల్ ఆర్ట్స్ రివైంజ్ డ్రామా అయినటువంటి కిల్ బిల్ వంటి పూర్తిస్థాయి యాక్షన్ సినిమాలో నటించాలన్నదే నా కోరిక".. అంటూ తన డ్రీమ్ బయట పెట్టింది..కోమలి ప్రసాద్ సినిమాలు..కోమలి ప్రసాద్ సినిమాల విషయానికి వస్తే.. నేను సీతాదేవి అనే సినిమాతో టాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈ హీరోయిన్.. ఆ తర్వాత నెపోలియన్, అనుకున్నది ఒకటి అయినది ఒకటి, రౌడీ బాయ్స్, సెబాస్టియన్ ఖఅ524, హిట్ -2, హిట్-3 వంటి సినిమాల్లో నటించింది. అలాగే పలు వెబ్ సిరీస్ లలో కూడా నటించింది.



# రెడ్డి గారి డ్రీమ్ ప్రాజెక్ట్ షురూ... ఇదే చివరిదా?

టాలీవుడ్ చరిత్రలో నిలిచి పోయే విధంగా సినిమాలు తీసిన గొప్ప దర్శకులు చాలా మంది ఉన్నారు. వారిలో ఎస్వీ కృష్ణారెడ్డి ఒకరు అనడంలో ఎలాంటి సందేహం లేదు. 1990ల్లో ఆయన నుంచి వచ్చిన ప్రతి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా యమలీల, ఘటోత్కచుడు, శుభలగ్నం, నెంబర్ 1 ఇలా చాలా సినిమాలు ట్రెండ్ సెట్టర్గా నిలిచాయి. ఆయన వేసిన కామెడీ ట్రాక్, ఆయన చేసిన స్పెషల్ సాంగ్స్ గురించి ఇప్పటికీ మనం మాట్లాడుకుంటూనే ఉన్నాం అంటే ఆయన స్థాయి ఏంటి, ఆయన గొప్పతనం ఏంటి అనేది అర్థం చేసుకోవచ్చు. అంతటి గొప్ప దర్శకుడు ఇప్పటికీ సినిమాలు తీస్తూనే ఉన్నాడు. కానీ ఇప్పుడు ఆయన సినిమాలు ఎందుకు తీస్తున్నాడా అని ఆయన అభిమానులు, ఆయన సన్నిహితులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నుంచి వచ్చిన సినిమాలన్నీ డిజాస్టర్లుగా నిలుస్తున్నాయి.యమలీల 2 ఫ్లాప్గత 20 ఏళ్లుగా రెడ్డి గారి నుంచి వచ్చిన సినిమాల్లో ఏ ఒక్కటి హిట్ కాలేదు. కొన్ని సినిమాలు వచ్చాయనే విషయం కూడా ప్రేక్షకులకే కాదు, ఇండస్ట్రీ వర్గాల వారికి, మీడియా సర్కిల్స్లోనూ తెలియదు, గుర్తు లేదు. తన సూపర్ హిట్ మూవీ యమలీల ను మళ్లీ చూపించాలనే ఉద్దేశంతో యమలీల 2 ను చేసిన రెడ్డి గారు తీవ్రంగా నిరుత్సాహ పరిచారు. ఆ సినిమా తర్వాత దాదాపు పదేళ్లు గ్యాప్ తీసుకుని చేసిన ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు సినిమా సైతం డిజాస్టర్గా నిలిచింది. ఇరవై ఏళ్లుగా హిట్ లేకున్నా ఎస్వీ కృష్ణ రెడ్డి సినిమాలను తీయడం మాత్రం మానడం లేదు. ఆయన మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఈసారి తన డ్రీమ్ ప్రాజెక్ట్ను లైన్లో పెట్టాడు. సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న హిట్ను కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడని ఆయన సన్నిహితులు అంటున్నారు.దిల్ రాజు, వినాయక్ గెస్ట్లుగాఎస్వీ కృష్ణారెడ్డి చాలా కాలంగా 'వేదవ్యాస' అనే సినిమాను చేయాలి అనుకుంటున్నాడట. ఈ కథ ఆయన వద్దకు వచ్చి చాలా కాలం అయింది. కొన్ని కారణాల వల్ల వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఈ సమయంలో ఆయన తన డ్రీమ్ ప్రాజెక్ట్ను పూర్తి చేయాలని నిర్ణయించుకోవడం ఖచ్చితంగా పెద్ద విషయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ లేడీ ఓరియంటెడ్ కథను




రెడ్డి గారు మొదలు పెట్టారు. ఈ సినిమా పూజా కార్యక్రమాల్లో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వినాయక్, అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివి వినాయక్ క్లాప్ కొట్టగా, దిల్ రాజు చిత్ర యూనిట్ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సినిమాతో రెడ్డి గారు మళ్లీ ఫామ్లోకి రావాలని అతిథులు ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రెగ్యులర్ షూటింగ్ వెంటనే మొదలు పెట్టబోతున్నట్లు యూనిట్ సభ్యులు పేర్కొన్నారు.ంటలవతీబితిబవఎవనిబిఈ సినిమా కథ రీత్యా హీరోయిన్ను సౌత్ కొరియా నుంచి దించారని తెలుస్తోంది. కొరియన్ నటి జున్ హ్యూన్ జీ ఇప్పటికే ఇండియా వచ్చింది. ఆమెపైనే క్లాప్ కొట్టి మరీ షూటింగ్ ప్రారంభించారు. రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి ఏకధాటిగా షూటింగ్ చేస్తారని సమాచారం అందుతోంది. ఈ సినిమాలో సున్నితమైన అంశాలను చూపించబోతున్నట్లు ఎస్వీ కృష్ణారెడ్డి సన్నిహితులు అంటున్నారు. ఇప్పటికే హిట్ లేక ఢీలా పడ్డ కృష్ణారెడ్డి ఈ సినిమాతో అయినా పుంజుకుంటారా అనేది చూడాలి. ఇండస్ట్రీలో మాత్రం కొందరు ఈ సినిమా రెడ్డి గారి చివరి సినిమా కావచ్చు అని విశ్లేషిస్తున్నారు. ఆయన మాత్రం ఇది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అంటున్నారు, కానీ చివరి సినిమా అని మాత్రం అనడం లేదు. కనుక ఆయన నుంచి మరిన్ని సినిమాలు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అభిమాని కోసం మెగా భరోసా

హీరోలపై ఒక్కొక్కరు ఒక్కోలా అభిమానం చాటుకుంటారు. కొందరు పాదయాత్రలు, సైకిల్ యాత్రలు అంటూ కిలోమీటర్లు మేర ప్రయాణిస్తున్నారు. రీసెంట్ గా పవన్ కళ్యాణ్ కోసం కర్నూలు జిల్లా ఆదోని నుంచి అమరావతికి సైకిల్ యాత్ర చేపట్టిన మెగా మహిళా అభిమాని రాజేశ్వరి.. పవర్ స్టార్ ను కలిసి మాట్లాడి ఆశీర్వాదం తీసుకున్నారు.ఇప్పుడు ఆమె కర్నూలు నుంచి హైదరాబాద్ కు సైకిల్ యాత్ర చేపట్టారు. అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవిని కలిసేందుకు కొన్ని వందల కిలోమీటర్లు సైకిల్ ను తొక్కుతూ ప్రయాణించారు. ఆ సమయంలో సంఘీభావం తెలుపుతూ మెగా ఫ్యాన్స్ కూడా కొన్ని ప్రాంతాల్లో రాజేశ్వరి సైకిల్ యాత్రలో పాల్గొన్నారు. ఇప్పుడు ఆమె హైదరాబాద్ చేరుకున్నారు.అయితే చిరంజీవి పట్ల ఆమెకున్న అచంచలమైన సంకల్పం, నిజమైన అభిమానం ఆమె కష్టతరమైన ప్రయాణానికి ఆజ్యం పోశాయి. తాజాగా ఆమె, తన పిల్లలతో కలిసి చిరంజీవిని కలిశారు. అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చిరు.. ఆమె అభిమానం పట్ల హృదయపూర్వకంగా స్పందించారు.చిరంజీవికి రాఖీ కట్టిన రాజేశ్వరి, దేవుడు ఇచ్చిన సోదరుడిగా భావించారు. అనంతరం తమ అభిమాన హీరోను కలిసిన క్షణంలో భావోద్వేగానికి కూడా గురయ్యారు. కన్నీళ్లు పెట్టుకోగా.. మెగాస్టార్ ఆమెను ఓదార్చారు. అయితే చిరు కూడా తన మంచి మనసు చాటుకున్నారు. సంప్రదాయంగా చీరను ఆశీర్వదిస్తూ ఆమెకు అందించారు.అంతేకాదు.. ఆమె పిల్లల చదువుకు సపోర్ట్ చేస్తానని మాట ఇచ్చారు. పిల్లలను చక్కగా చదువుకుని ఉద్యోగాలు చేయాలని చెప్పారు. తల్లిని మంచిగా చూసుకోవాలని కూడా తెలిపారు. తద్వారా.. రాజేశ్వరి కుటుంబానికి ప్రకాశవంతమైన, మరింత సురక్షితమైన భవిష్యత్తును అందిస్తానని తెలిపారు. ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.చిరంజీవి హామీ.. చర్యకు మించి ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అది ఆయన వ్యక్తిత్వానికి, తన సొంత కుటుంబంలా చూసుకునే అభిమానులతో లోతైన బంధానికి నిదర్శనమని కొనియాడుతున్నారు. చిరంజీవి అంటే ఏంటో అది ఒక ఉదాహరణగా చెబుతున్నారు. కేవలం రీల్ హీరోగా మాత్రమే కాకుండా.. రియల్ హీరో అని చెబుతున్నారు. నిజ జీవితంలో ఎంతో మంది ఆదర్శంగా నిలిచారని అంటున్నారు.



# సుందరి భీగీ సారి కూడా ఓపెనింగ్స్ తెచ్చి పెట్టలేదు..!

జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని హిందీలో చేసిన మరో మూవీ 'పరం సుందరి'. సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించాడు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి బాలీవుడ్ ప్రేక్షకుల్లోనే కాకుండా సౌత్ ప్రేక్షకుల్లోనూ అంచనాలు పెరుగుతూ వచ్చాయి. ఎందుకంటే ఈ సినిమా సౌత్ ఇండియా నేపథ్యంలో తెరకెక్కింది. ఎక్కువగా కేరళలో ఈ సినిమాను షూటింగ్ చేయడంతో పాటు, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ కావడం వల్ల పరమ్ సుందరి సినిమాను హిందీ ప్రేక్షకులతో పాటు సమానంగా సౌత్ ప్రేక్షకులు చూడాలి అనుకున్నారు. సినిమా నుంచి వచ్చిన ఒక్కొక్క అప్డేట్ సినిమాపై అంచనాలు మరింతగా పెంచాయి అనడంలో సందేహం లేదు. కానీ చివరకు సినిమా ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహంను చవి చూసింది.బుక్ మై షో లో పరం సుందరి బుకింగ్స్ సాధారణంగా సౌత్ ఇండియాలో ముఖ్యంగా టాలీవుడ్, కోలీవుడ్లో ఈ స్థాయి పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యి, హైప్ వస్తే ఖచ్చితంగా పెద్ద హీరోల స్థాయిలో సినిమాలు ఓపెనింగ్ను దక్కించుకుంటాయి. కానీ పరమ్ సుందరి బాలీవుడ్లో అడ్వాన్స్ బుకింగ్ విషయంలో చాలా నిరాశను మిగిల్చింది. బుక్ మై షో ఇతర బాక్సాఫీస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దేశం మొత్తం మీద కనీసం 35 వేల టికెట్లు అమ్ముడు పోలేదు. ఇది బాలీవుడ్ ఇండస్ట్రీ పరిస్థితికి అద్దం పడుతోంది. మహావతార్ నరసింహా సినిమా విడుదలైన నెల రోజుల తర్వాత కూడా వీకెండ్ లో లక్షకు పైగా టికెట్లు అమ్ముడు పోతున్నాయి. కానీ పరమ్ సుందరి కి మాత్రం పెద్దగా బుకింగ్ కావడం లేదు.జాన్వీ కపూర్ పరం సుందరి షోపరమ్ సుందరి నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పూర్తి స్థాయి రివ్యూలు వచ్చిన తర్వాత, మౌత్ టాక్ను అనుసారం ముందు ముందు షో లు, రాబోయే రోజుల కలెక్షన్స్ ఆధారపడి ఉంటాయి. ఇప్పటి వరకు పరమ్ సుందరి ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహపరిచింది అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు అంటున్నారు. జాన్వీ కపూర్ అందం, సిద్దార్థ్ మల్హోత్ర యొక్క గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో పరమ్ సుందరి విడుదల రోజు వరకు ఖచ్చితంగా రూ.10 కోట్లకు మించి అడ్వాన్స్ బుకింగ్ ద్వారా రాబడుతుందని అంతా భావించారు. కానీ అనుకున్నది తలకిందులు అయింది, అడ్వాన్స్ బుకింగ్ మరీ ఇంత నీరసంగా ఉంటుందని ఊహించలేదని స్వయంగా బాక్సాఫీస్ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు.భీగీ సారి పాటలో జాన్వీ అందాల ఆరబోత ఈ సినిమాలోని భీగీ సారి పాట లో జాన్వీ కపూర్ చీర కట్టి రెయిన్ డాన్స్ చేసింది. ఈ మధ్య కాలంలో చీర కట్టులో తడిసిన అందాలతో డాన్స్ చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉంటారు. సిద్దార్థ్, జాన్వీ కపూర్ల రెయిన్ డాన్స్, రొమాంటిక్ నెంబర్కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సినిమా కి ఖచ్చితంగా పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతుందని అంతా భావించారు. ఆ పాట విడుదల సమయంలో సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దాన్ని చూసి ఖచ్చితంగా మినిమం ఓపెనింగ్స్ ను అంతా ఆశించారు. కానీ తీరా చూస్తే సినిమా ఓపెనింగ్స్ విషయంలో తీవ్రంగా నిరాశను చవిచూడాల్సి వచ్చింది. సినిమాకు పాజిటివ్ టాక్ దక్కి, హిట్ వైపు దూసుకు పోయి, భారీ వసూళ్లను పరమ్ సుందరి దక్కించుకుంటుందేమో చూడాలి. జాన్వీ కపూర్ ఈ సినిమాతో అయినా బాలీవుడ్లో బ్రేక్ దక్కించుకుంటుందా అనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా

**- పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ,ఆగస్టు 29,సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోపు తెలియజే యాలని, 31 వరకు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురిస్తామని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఈ నెల 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ కిడ్స్ లో జాతీయ క్రీడా దినోత్సవం

**.--సీనియర్ క్రీడాకారుడు చంద్రపాల్ కు సన్మానం.**

గోదావరిఖని ఆగస్టు 29, హాకీ క్రీడా దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కల్యాణ్ నగర్ లోని శ్రీ యాపిల్ కిడ్స్ స్కూల్ లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ హాకీ క్రీడాకారుడు పోతుల చంద్రపాల్ ను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు డాక్టర్ బాల్ త్రో పోటీ నిర్వహించి ముఖ్యఅతిథి చంద్రపాల్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ పిల్లలు క్రీడా మైదానాల్లో కనబడడం లేదని, విద్యార్థులు స్కూల్ తర్వాత తప్పకుండా తమకు వచ్చిన, నచ్చిన ఆటలు ఆడాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం క్రీడలపై ఆసక్తితో నూతనంగా క్రీడా ఉపాధ్యాయుడిని నియమించుకోవడం అభినందించదగిన విషయమన్నారు.

అది పిల్లలలో క్రీడాసక్తిని పెంచుతుందని, తద్వారా విద్యార్థులు క్రీడలలో రాణించడానికి దోహదం చేస్తుందని, వారు ఉన్నతస్థాయి క్రీడలలో పాల్గొని పతకాలు సాధించే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ గాలి సునీత మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉన్నతస్థాయి స్థానిక క్రీడాకారులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులను నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా తయారు చేస్తామని, అందుకు సీనియర్ క్రీడాకారులు తమకు సహకరించాలనికోరారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నియమితులైన క్రీడా ఉపాధ్యాయుడు సుదేశ్ కుమార్ ను సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.అరుణ, అకాడమిక్ హెడ్ ఫర్జాన, ఉపాధ్యాయులు దివ్యజ్యోతి, మౌనిక, స్రవంతి, క్షేమ, శర్మ, నిరీక్షణ న్యూస్ ప్రతినిధి శాంతి నిరీక్షణతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఆగస్టు 29,కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. శ్రీకర్ దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం విద్యార్థులు ఆకట్టుకునే స్పోర్ట్స్ టార్చ్, వ్యాయామ కసరత్తులు, యోగా, పిరమిడ్ ప్రదర్శనలు చేసి క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి నృత్యాలు, క్రీడల ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు చేసి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకర్ విద్యార్థుల్లో క్రీడలు క్రమశిక్షణ, సహనాన్ని పెంపొందిస్తాయని, ఆటల ద్వారా టీమ్ స్పిరిట్, నాయకత్వ లక్షణాలు వస్తాయని పేర్కొన్నారు. "మేజర్ ధ్యాన్‌చంద్ మన దేశానికి హాకీలో ఎన్నో విజయాలు సాధించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రీడల్లో రాణించాలి"అని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, పి.ఇ.టి. జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, అశోక్ తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 1 కోటి 97.50 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్.**

గోదావరిఖని : రామగుండం నియోజకవర్గం లో శుక్రవారం నాడు 1 కోటి 97.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అన్నారు. ఈ పనులు ఎన్ టి పి సి ట్రాన్సఫర్ డ్యూటీ నిధులతో ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, కృష్ణనగర్, శ్రీనగర్ కాలనీ, మల్లాపూర్ ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో చేపట్టబడుతున్నాయి. ఈ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ:రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి?సంక్షేమాలను సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గంలో విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.రామగుండం నియోజకవర్గంలో ?300 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, త్రాగునీటి అభివృద్ధి పనులు చేపడుతున్నాం.రామగుండంలో 1ళ800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

# బ్యారేజీలతోనే పొలాలు మునుగుతున్నాయనటోళ్లు జవాబు చెప్పాలే

**-పార్వతీ గేట్లు దించకున్నా పోటుకమ్మిపొలాలు మునిగినయ్**

**-రైతులు ఎదుగబోతున్నారనే కుట్రతోనే ఎమ్మెల్యే కుట్రలు**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని ,బ్యారేజీలు వృదా అని, బ్యారేజీల నీళ్ల వల్లే పంట పొలాలు నీట మునిగిపోయి రైతులు నష్టపోతున్నా రని మాట్లాడే వారు ఈనాడు బ్యారేజీ గేట్లు ఎత్తి ఉన్నా, ఒక్క చుక్క నీరు ఆపకుండా ఎలా మునిగిపోయాయో సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.శుక్రవారం మంథని గోదావరినది వరద ప్రవాహాన్ని, మునిగిన పంటలను పుట్ట మధు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామ సమీపంలోని పార్వతీ బ్యారేజీ దిగువ ఉన్న ప్రాంతాలను పరిశీలించామని, బ్యారేజీ గేట్లు మొత్తం ఎత్తి ఉన్నా గోదావరినది పోటు కమ్మి పొలాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల పొలాలే మునిగిపో యాయని అన్నారు. ఇంత గొప్ప ప్రాజెక్టును నిర్వీర్యంచేసి ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేశారని ఆయన మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పారదర్శకంగా కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామ లం అవుతుంటే మంథని ఎమ్మెల్యే కళ్లు మండిపోతున్నా యని దుయ్యబట్టారు. మంథని ఎమ్మెల్యే ఇక్కడ పుట్టలేద ని,పెరుగలేదని, ఈ ప్రాంతంతో సంబంధం లేకపోవడం మూలంగానే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఒకప్పుడు ఖానాపూర్ శివారులోని బండలమడుగుతో తనకు నాలుగు ఎకరాల భూమి ఉ ండేదని, గోదావరి పోటు కమ్మి అందుపెట్టితే ఆ అందుల్లో తన తండ్రి నువ్వులు పండించాడని, అందుభూమిలో పంటలు పండించిన చరిత్ర ఇక్కడి రైతులకు ఉందని చెప్పారు. ఆంధ్రా ప్రాంతంలో రైతులు మూడు పంటలు పండిస్తారంటే చూడలేదని, తూర్పు పశ్చమ గోదావరి జిల్లాల్లో తరహాలో మూడు పంటలు పండించేలా ఎదుగుతున్నారనే మంథని ఎమ్మెల్యే కక్ష్యకట్టి ప్రాజెక్టును ఆపాలని చూస్తున్నాడని అన్నారు. ఆనాడు ఈ ప్రాంతా రైతాంగానికి ఏ కష్టం రాకుండా మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడంతో పాటు కరెంటు, నీళ్లు, ఎరువులు అందించి మూడు పంటలు పండించే దిశగా ప్రయాణిం చేలా చేశాడని గుర్తు చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తకుండా బరాజ్‌ల గేట్లు దించి రైతులకు సాగునీరు అందించేలా మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పేరు, కేసీఆర్ పేరు నియోజకవర్గంలో చిరకాలం ఉంటుందనే కక్ష్యతోనే మంథని ఎమ్మెల్యే కుట్రలు చేస్తున్నా దని ఆయన ఆరోపించారు. 40ఏండ్లు మా కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలు ఏకదాటిగా అవకాశం ఇస్తే ప్రాజెక్టులు వృదా, ఈ ప్రాజెక్టులతోనే పంటలు మునిగిపోతాయని మంథని ఎమ్మెల్యే అనడం ఆయన అవివేకానికి నిదర్శన మని, మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయకపోయినా ఈప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులైనా ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. మంథని నియోజక వర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారనేది నేటి పరిస్థితులే సాక్ష్యమ ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులుయెగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కాయితి సమ్మయ్య, పోలు కనకరా జు, కనవేన శ్రీనివాస్ యాదవ్, పుప్పాల తిరుపతి, గొబ్బూరి వంశీ, ఎస్ కే యాకూబ్, వేల్పుల గట్టయ్య, మంథని లక్ష్మణ్, బోనాల నరేందర్, జావేద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నకిలీ పాస్ పుస్తకాల గుట్టురట్టు.. ముగ్గురు అరెస్టు

కురవి, ఆగస్టు 29: నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేసి వివిధ బ్యాంకుల్లో రూ.16,90,000 విలువగల రుణాలు ఇప్పించిన గుట్టును కురవి పోలీసులు రట్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు వివరాలను వెల్లడించారు. కురవి మండలం నేరడ శివారు ఎల్కచెట్టు తండా జీపీ పరిధిలోని మంచ్యా తండాకు చెందిన మూడ్ బాలాజీ, మహబూబాబాద్ మండలం అమన్ గల్ శివారు కస్నా తండాకు చెందిన బానోత్ హరికిషన్, జాఫర్‌గడ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన బానోత్ వర్జన్ ముగ్గురు కలిసి వివిధ మండలాల్లోని కొంతమంది రైతులకు మభ్య పెట్టి మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం అని, దానికి ఖర్చు అవుతుందని చెప్పి వారు ఒక్కో పాస్ బుక్ కి రూ.10వేలు వసూళ్లు చేశారు.నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి వివిధ బ్యాంకుల్లో ముగ్గురికి లోన్ రూ.16,90,000 విలువ గల లోన్స్ ఇప్పించారు. అలాగే మరల కొంతమంది వ్యక్తులవి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి వీటికి నకిలీ 1బీ, ఈసీ లు తయారు చేయడానికి కురవికి వచ్చిన సమయంలో వీరిని పట్టుకున్నామన్నారు. ఈ కేసుతో సంబంధం ఉందని భావిస్తున్న కొంతమంది పరారీ లో వున్నారని వివరించారు. సమావేశంలో రూరల్ సీఐ సర్వయ్య, సీసీఎస్ సీఐ హత్తిరామ్, కురవి ఎస్ గండ్రాతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యూటిఫుల్ ప్రధానికి బిగ్ షాక్..

**షినవత్రాను తొలగిస్తూ కోర్టు తీర్పు**

థాయ్‌ల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రా కు గట్టి షాక్ తగిలింది. పొరుగుదేశమైన కాంబోడియా ప్రధానితో జరిపిన ఫోన్ సంభాషణపై షినవత్రాపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఆమెను సస్పెండ్ చేస్తూ ఇటీవలే తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తాజాగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆమెను పదవి నుంచి తొలగిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. ఆమె నియమాలను ఉల్లంఘించారని, రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి పదవికి అనర్హురాలని పేర్కొంది.ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను 'అంకుల్' అని సంబోధించిన పెటంగటార్న్ షినవత్రా.. తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది.దీనిపై గత నెల విచారణ చేపట్టిన కోర్టు.. కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారని చెప్పడానికి తగిన ఆధారాలున్నాయని పేర్కొన్నది. ప్రధానమంత్రి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెపై చర్యలు తీసుకుంది. పదవి నుంచి తొలగిస్తూ తీర్పు చెప్పింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా షినవత్రా నిలిచారు.నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో.. మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె అయిన పెటంగటార్న్ షినవత్రా నూతన ప్రధానిగా గతేడాది ఆగస్టులో బాధ్యతలు చేపట్టారు. 37 ఏళ్ల వయస్సులో ప్రధాని అయిన ఆమె.. దేశంలో ప్రధాని పదవి చేపట్టిన అతి పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందారు. రెండో మహిళా ప్రధానిగా కూడా చరిత్ర సృష్టించారు. అంతేకాదు, అందం, ఫ్యాషన్స్‌లోనూ స్టైల్ ఐకాన్‌గా, బ్యూటిఫుల్ పీఎంగా నెట్టింట విశేష ఆదరణ సొంతం చేసుకున్నారు. అయితే, ఓ ఫోన్ కాల్ ఆమె కొంప ముంచింది. పదవి చేపట్టిన ఏడాదికే దిగిపోవాల్సి వచ్చింది.



# శుక్రవారం సభలతో మహిళల్లో చైతన్యం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ ,ఆగస్టు 29, ప్రతి పల్లెలో శుక్రవారం సభలు నిర్వహించి మహిళా సంక్షేమంపై అవగాహన కల్పించడం ద్వారా మహిళల్లో చైతన్యం నిండుతోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో చిన్న చిన్న వేదికలు ఏర్పాటు చేసి శు క్రవారం సభ ప్రారంభించామని తెలిపారు. ఈ సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉ ందో తెలుసుకోగలుగుతుందని వివరించారు. మహిళలకు చదువు కూడా ఎంతో అవసరమని, చదువు ఆపేసిన మహిళ 10వ తరగతి ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. తద్వారా తమ పిల్లల క్రమశిక్షణకు మార్గదర్శకం చేయవచ్చని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అక్కడ అన్ని వసతులు ఉ ంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయిన మహిళకు చీర బహుకరించారు. ఈ సందర్భంగా కూరగాయలతో చేసిన పోషణ విఘ్నేషునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, సిడిపిఓ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, మెడికల్ ఆఫీసర్ శ్రవణ్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు కారణం పేదరికమే : డాక్టర్ అశోక్



కురవి, ఆగస్టు 29 : తరాల మధ్య పేదరికం కొనసాగించడంలో బాల్య వివాహాలే ప్రధాన కారణమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి పోలీసు స్టేషన్ ఆవరణలో బాల్యవివాహాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకముందు అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండకముందు అబ్బాయికి వివాహం జరపడం చట్టరీత్యా నేరమని, ఎంతటి వారినైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.చిన్న వయసులో పెళ్లి చేసుకున్న వారిలోనే గృహహింస అధికమని, అదే విధంగా తరాల మధ్య పేదరికం కొనసాగుతుందని, మహిళలు అట్టడుగు స్థాయిలోనే మిగిలిపోతున్నారని వివరించారు. చిన్న వయసులో గర్భధారణ, కుటుంబ బాధ్యతలు వ్యక్తిగతంగా, సమాజపరంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని అన్నారు.ఈ సందర్భంగా కురవి ఎస్ఐ గుండ్రాతి సతీష్ మాట్లాడుతూ.. శిశు మరణాలు, పురిటి మరణాలకు ప్రధాన కారణం బాల్యవివాహాలేనని గుర్తుచేశారు. బాల్య వివాహాలు అడ్డుకోవడం సమాజంలో అందరి బాధ్యత అన్నారు. సదస్సులో పోస్టర్లు ఆవిష్కరించి, పాల్గొన్న వారితో బాల్యవివాహాలు చేయనివ్వమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బత్తుల వెంకటయ్య, ఉమెన్ కానిస్టేబుళ్లు అనిత, మాధవి, స్థానికులు గిరి, హుస్సేన్, లక్ష్మణ్, కోటేశ్వర తదితరులు పాల్గొన్నారు.దితరులు పాల్గొన్నారు.

# అధికారులపై తిరగబడ్డ ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులు

**ఉద్రిక్తత.. తోపులాటలో సొమ్మసిల్లిపోయిన మహిళా రైతు**

నారాయణపేట ఆగస్టు 29 జిల్లా కొడంగల్-నారాయణపేట ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులు అధికారులపై తిరగబడ్డారు . దీంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తోపులాటలో మహిళా రైతు సొమ్మసిల్లిపోవడంతో ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు సర్వే చేయడానికి అధికారులు రావడంతో రైతులంతా ఏకమై అధికారులను అడ్డుకున్నారు.విషయం తెలుసుకున్న పైఅధికారులు వందల మంది పోలీసులను అక్కడికి పంపించడంతో పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. బాపనగుట్ట రైతులతో పాటు మహిళ రైతులు కూడా వచ్చి రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సమయంలో గ్రామంలో మల్లమ్మ అనే మహిళ రైతు స్పృహతప్పి పడిపోవడంతో ఆమెను ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. భీమప్ప అనే రైతు సర్వే కోసం వచ్చిన అధికారి కాళ్లు మొక్కుతా సార్.. మాకు చాలినంత డబ్బులు ఇస్తామని చెప్పిన తర్వాతనే సర్వే చేయాలని కాళ్లపై పడి వేడుకున్నాడు.ఉదయం 6 గంటలకు ప్రారంభమైన రాస్తారోకో పది గంటల వరకు కొనసాగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అక్కడికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన విధానం ప్రకారమే చేస్తున్నామని ఇప్పటికే డబ్బులు వచ్చిన రైతులకు కూడా ప్రభుత్వం పెంచి ఇస్తే అది కూడా మిగతా రైతులు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ మొగులప్ప మాట్లాడుతూ రైతుకు సరైన ధర నిర్ణయించిన తరువాతనే సర్వే చేపట్టాలని కోరడంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# జల దిగ్బంధం లో బోధన్ నియోజకవర్గం

నిజామాబాద్,బోధన్ నియోజకవర్గం జల దిగ్బంధంలో చిక్కుకుంది. సాలురా మండలం ఖాజాపూర్, మందర్నా, హున్సాగ్రామాలు జలమయమయ్యాయి. ఇళ్ల చుట్టూ నీళ్ళు చేరడం తో అధికారులు అలెర్ట్ అయ్యారు. గ్రామాలను ఖాళీ చేయించారు. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. మూడు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చింత సురేష్ బేటి



కర్నూలు(విజయసారథి):జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు శుక్రవారం విశాఖపట్నం లోని స్థానిక బై వ్యూ హోటల్ లోని జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరుగుతున్న జనసేన పార్టీ బలోపేతం, రాజకీయ పరిణామాలపై, చింతా సురేష్ బాబు, పవన్ కళ్యాణ్ కి వివరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తల శిక్షణ కేంద్రం ప్రారంభం



శ్రీకాకుళం(విజయసారథి):శ్రీకాకుళం పట్టణంలో అభ్యుదయ డిగ్రీ కళాశాలలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్కిల్ డెవలప్మెంట్, నోడల్ ఆఫీసర్ శ్రీ సాయి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ వారు త్రెడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు పరిశ్రమలను నెలకొల్పుటకు మెలకులను నైపుణ్యతను నెల రోజులు పాటు అందిస్తారని తద్వారా పారిశ్రామికవేత్తలుగా మాత్రవే కాకుండా విజయవంతమైనటువంటి ఆర్థిక నైపుణ్యతను అందిపుచ్చుకుంటారని ,అనేకులకు జీవనోపాధిని కల్పించుటలో ఈ పరిశ్రమలు ఉపయోగ దాయకంగా ఉంటాయని తెలియజేశారు. మన ప్రభుత్వం కల్పిచున్నా మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడారు. ప్రిన్సిపల్ రమేష్. జిల్లాసమన్వయకర్త అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు పవన్ ,నర్సింగ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# మా నైతికతను చులకన చేయాలనే కుట్ర

## అది మీవల్ల సాధ్యం కాదని గుర్తుంచుకోండి

## వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమ కరుణాకర్ రెడ్డి

రాజమండ్రి,ఆగస్ట్29:మా నైతికతను ప్రజల్లో పలుచన చేయాలని చూస్తున్నారు.. అది సాధ్యం కాని పని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమాన కరుణాకర్‌రెడ్డి అన్నారు.. ఏపీ మద్యం కుంభకోణంలో అరె÷-టసైన ఎంపీ మిథన్‌రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండగా.. ములాఖత్‌లో మిథున్‌రెడ్డిని భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్. డాక్టర్ గూడూరు శ్రీనివాసరావు కలిశారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన భూమన.. దొంగనోట్ల, దొంగ ఓట్ల రాజ్యం ఒక రాజ్యమే కాదు అన్నారు.. వైసీపీ నేతలను, కార్యకర్తలను ఛంబల్ లోయ దొంగలుగా వెంటాడుతున్నారు.. వైసీపీ నేతలను జైల్లో కుక్కడం ఆనవాయితీగా మరింది. జగన్మోహన్ రెడ్డి దగ్గర పని చేసిన నిజాయితీ అధికారులను, ఆప్తులను కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తుంది. ఇటువంటి అరెస్టులకు మేం భయపడబోం.. మా నైతికతను ప్రజల్లో పలుచన చేయాలని చూస్తున్నారు అంటూ మండిపడ్డారు..

# ప్రజాసమస్యల పరిస్కారమే నా ధ్యేయం

## ఎమ్మెల్యే గొండు. శంకర్

## ప్రజాదర్బార్ కు అశేష జనవాహిని



శ్రీకాకుళం సిటీ(విజయసారథి):శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు.శంకర్, ప్రజల కష్టాలు తీర్చటానికి, అందరికోసం .. అందరివాడై, ప్రజాసమస్యలను భుజానవేసుకొని, సత్వర పరిస్కారమందిస్తున్నారని, ప్రజాదర్బార్ లో వినతులు అందించటానికి వచ్చిన నియోజకవర్గ ప్రజలు, స్థానికులు తెలిపారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు శుక్రవారం జనవాహినితో కిక్కరసిపోయింది. ప్రతీ సమస్యకు గొండు.శంకర్ తనదైన శైలిలో పరిస్కారమార్గం చూపిస్తుండటంతో, శ్రీకాకుళం అర్బన్, రూరల్, గార మండల ప్రజలు, వికలాంగుల బృందం, ప్రజాదర్బార్ కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వము ప్రజా సమస్యల పరిస్కారానికే పెద్దపీట వేస్తుందని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ తిరుగులేని సుపరిపాలన అందిస్తుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గడిచిన కాలంలో కూటమి అమలుపరిచిన పథకాలే ఇందుకు నిదర్శనమని, రానున్న కాలంలో రాష్ట్రభివృద్ధిని చూస్తారన్నారని, ప్రజాసమస్యల పరిస్కారమే నా ధ్యేయమని, అందరికీ అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రూరల్, గార, పరిసర గ్రామ ప్రజలు, టీడీపీ నగర, మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో అరకొర కేటాయింపులు

## రైతుల అవస్థలు పట్టించుకోని ప్రభుత్వాలు

అనురావతి,ఆగస్ట్29: ఎరువులకు కొరత లేదని, త్వరలోనే యూరియా వచ్చేస్తుందని సర్కారు చెబుతుండగా పరిస్థితి అంత ఆశాజనకంగా ఏమీ లేదు. గత ఖరీఫ్ రాష్ట్రంలో 6.32 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2025 ఖరీఎ÷-లో కేంద్రం 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గించింది. ప్రభుత్వ గణాంకాల మేరకు... నెల వారీ అవసరాల మేరకు ఆగస్టుకు 4.67 లక్షల టన్నులు కావాలి. ఇప్పటికి 3.37 లక్షల టన్నులు వచ్చాయంటోంది. ప్రారంభ నిల్వలతో కలిపి 4.82 లక్షల టన్నులు అమ్ముడయ్యాయి. ఇంకా 1.52 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయి. విజయనగరం, మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆగస్టుకు అవసరమైన యూరియాలో భారీ లోటు-నెలకొంది. మార్క్‌ఫెడ్ తీసుకున్న 70 శాతం యూరియాను తమ గోదాములలో నిల్వపెట్టి బాగా ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లోని ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఏసిఎస్), రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్) పంపుతామంటోంది. ఆ విధంగా పంపిన యూరియాలో అధిక భాగం స్థానిక అధికార కూటమి నాయకుల నియంత్రణలోకి వెళుతోంది. ఒక వైపు మార్కెట్లో యూరియా కనిపించకపోవడం మరోవైపు సహకార సంస్థలకు చేరిన ఎరువు సక్రమ పద్ధతిలో పంపిణీ జరగకపోవడంతో రైతులకు యూరియా అగచాట్లు- మరింత పెరిగాయి. రైతుల యూరియా కష్టాలను పరిష్కరించాల్సిన రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాలతో మరిన్ని సమస్యలను సృష్టిస్తోంది. సబ్సిడీ భారాన్ని తగ్గించుకునేదాంట్లో భాగంగా యూరియా కేటాయింపులను తగ్గించిన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రాని అవసరమైన యూరియాను సాధించే బదులు, ఇక్కడికి వచ్చిన ఎరువులో అత్యధిక వంతు తానే తీసుకొని రైతులకు పంపిణీ చేయ నిశ్చయించడంతో కొత్త సమస్య ముందుకొచ్చింది. కేంద్రం నుంచి ఎపికి దిగుమతవుతున్న యూరియాలో 70 శాతం మార్క్ఫెడ్కు, తతిమ్మా 30 శాతం ప్రైవేటు డీలర్లకు అంది. ప్రభుత్వ ఈ చర్యను ఎరువుల కంపెనీలు, డీలర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సరిగ్గా యూరియా కొరత తలెత్తిన సమయంలో సర్కార్ తన వాటా పెంచడంతో కంపెనీలు రాష్ట్రానికి యూరియాను దాదాపు బంద్ చేశాయి. తాము యూరియా వ్యాపారం చేయబోమని డీలర్లు మొరాయిస్తున్నారు. దాంతో మార్కెట్లో అమాంతం యూరియా కనిపించని విపత్కర పరిస్థితి నెలకొంది. ఈ పరిణామంతో యూరియా కొరత మరింత తీవ్రమై రైతుల్లో ఆందోళన అధికమైంది. యూరియా కొరతను ఎలాగోలా మేనేజ్ చేయాలన్న హడావుడిలో ఎపి ప్రభుత్వం ఎరువుల పంపిణీపై తనకు కలిగిన అధికారాన్ని ఉపయోగించింది. అరకొరగా ఎపికి వస్తున్న యూరియాలో 70 శాతాన్ని మార్క్ఫెడ్కు స్వాధీనం చేసి, తతిమ్మా 30 శాతాన్ని ప్రైవేట్ డీలర్లకు వాటా వేసింది. రాష్ట్రంలో ఎక్కడికి రైల్వే రేక్ లొచ్చినా మార్ఫెడ్, వ్యవసాయాధికారులు 70 శాతాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. కాగా ఎరువుల కంపెనీలు యూరియా డిమాండ్ను క్యాష్ చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడు ప్రభుత్వం 70 శాతం యూరియాను తన ఖాతాలో వేసుకోవడంతో కంపెనీలు తమ లాభాలు పోతాయని రాష్ట్రానికి మొత్తానికే యూరియా సరఫరాను నిలిపేశాయని తెలిసింది. డీలర్లు కూడా తమకు యూరియా వద్దని తిరస్కరిస్తున్నాయని సమాచారం.

# పిన్నెల్లి సోదరులకు హైకోర్టు షాక్

## ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

అమరావతి,ఆగస్ట్29: పిన్నెల్లి సోదరులకు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.బెయిల్ విషయంలో ఊరట దక్కలేదు. టీడీపీ నేతల జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. మాచర్లకు సమీపంలో జరిగిన జంట హత్యల కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వెంకటరామిరెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం.. కొట్టివేసింది. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పరారీలో ఉన్నాడు. తెదేపా నేతల జంట హత్యల కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వారిద్దరూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. వారి పిటిషన్‌ను కొట్టివేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెదేపా నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్షి, మృతుల బంధువు తోట ఆంజనేయులు ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేశారు. ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట వెంకట్రామయ్య, ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పేర్కొన్నారు. జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల పాత్ర ఉందని, అందుకు ఆధారాలున్నాయని పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21న హైకోర్టులో వాదనలు వినిపించారు. హత్య వెనుక పిటిషనర్ల కుట్ర, ప్రోద్బలం ఉన్నాయి. నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారు. హత్యలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్‌లో మాట్లాడుతుంటారు. ఇందుకు సాంకేతిక, ఫోన్‌కాల్ రికార్డు ఆధారాలున్నాయి. ఆగస్టు 21న జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు ప్రకటించారు. తాజాగా పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# సుప్రీంకోర్టుకు విజయ్ టీవీకే పార్టీ...

తమిళనాడు: తమిళ నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకే పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పరువు హత్యలపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని సుప్రీంలో టీవీకే పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్రంలో ఓ దళిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దళిత సాఫ్ట్‌వేర్‌కు న్యాయం జరగాలని కోరుతూ.. పరువు హత్యలపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని టీవీకే ధర్మాసనాన్ని ఆశ్రయించింది.రాష్ట్రంలో జులై 27న తిరునెల్వేలిలో ఐటీ ఉద్యోగి కవిన్ సెల్వగణేషన్ హత్య సంచలనం రేపిన సంగతి తెలిసిందే. కవిన్ వేరొక సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడు. ఇది నచ్చని ఆమె సోదరుడు సుర్జిత్, కవిన్‌ను హత్య చేశాడు. ఈ హత్యకు సంబంధించి సుర్జిత్‌తో పాటు అతడి తండ్రి శరవణన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే.. రాష్ట్రంలోని పలు పార్టీలు ఈ పరువు హత్యలకు సంబంధించి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరాయి. ఎంతకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో టీవీకే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది.




# ఎయిడ్స్ రహిత సమాజానికి స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కీలకం..

## ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఎయిడ్స్‌ని నివారిద్దాం..

## వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

## జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.



విజయవాడ,ఆగస్ట్29: హెచ్ఐవి/ ఎయిడ్స్ పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించడంతో పాటు వ్యాధిగ్రస్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడం ద్వారా ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంతో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం వైద్య ఆర్యోగ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఎయిడ్స్ వ్యాధి నివారణ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా చేపట్టిన విన్నూతకార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలలో భయం పోగొట్టి మనోధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను తగ్గించడం జరిగిందన్నారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధిని పూర్తిగా నివారించి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నెలకోల్పడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలక మన్నారు. వ్యాధి నివారణకు ప్రజలలో మరింత అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యవంతమైన వారిగా తీర్చిదిద్దిన్నప్పుడు అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. జిల్లాలో విజయవాడ, మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేటలలో హెచ్ఐవి /ఎయిడ్స్ పరీక్షల కేంద్రాలతో పాటు ఐసిటిఆర్ మొబైల్ వాహనం ద్వారా ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తాన్ని, 17 బ్లడ్ బ్యాంకుల ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి, పాత ప్రభుత్వ ఆసుపత్రులలో ఎఆర్‌టి సెంట్రల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు సేవలందించేందుకు 9 స్వచ్ఛంద సంస్థలు సేవలు అందిస్తున్నాయన్నారు. 2024-2025 సంవత్సరంలో 1,300 హెచ్ఐవి పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగిందని, వీరిలో 1,291 మందికి వైద్య సహాయం అందించడంతో పాటు 1,924 మందికి పెన్షన్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. బావితరాలు హెచ్ఐవి బారిన పడకుండా రక్షించుకోవాలంటే ప్రజలను చైతన్య వంతులను చేయడమే ప్రధాన మార్గమన్నారు. వ్యాధి సోకిన వ్యక్తుల పట్ల వివక్షలేని వాతావరణం కల్పించడంతో పాటు సమాజంలో సమాన హక్కులు ఉంటాయని గుర్తించేలా కృషి చేయాలన్నారు. విద్య, ఉ




ద్యోగం, ఉపాధి మరియు వైద్య అవసరాలను కల్పించి వివక్షత లేని వాతావరణాన్ని కల్పించాలన్నారు. "మీకు తెలుసా" కాంపెయిన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధికి వ్యాప్తి, నివారణ మార్గాలు, వ్యాధి పరీక్షలు నిర్వహించుకోవడం, వైద్య సేవలు పొందడం, కండోమ్ వాడకం, వ్యాధి నివారణ పై చర్చాగోష్టులు నిర్వహించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా చర్యలు తీసుకోవడం, టోల్ ఫ్రీ నెంబర్ 1097 ద్వారా సహకారం పొందడం, వైరల్‌లోడ్ తగ్గించడం వంటి అంశాలను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక ప్రచార పద్దతుల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకునేలా మరింత కృషి చేయాలన్నారు. వ్యాధి బారిన పడిన వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని, మందులను అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించి, వ్యాధిగ్రస్తులు మందులను క్రమపద్దతిలో నిత్యం తీసుకునేదిలేనిది స్వచ్ఛంద సంస్థలు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ సూచించారు.అనంతరం ఎయిడ్స్ వ్యాధి పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలు, బుక్‌లెట్లను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ విడుదల చేశారు. కార్యక్రమంలో డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, అడిషనల్ డిఎంఅండ్ హెచ్‌వో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డా.బి.బాను నాయిక్, జెడ్పీ సీఈవో కె. కన్నమనాయుడు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com